

నవతెలంగాణ

www.navatelangana.com

అంతర్జాతీయ మహిళా దినోత్సవం



04

ప్రత్యేక అనుబంధం | శనివారం | 08 మార్చి | 2025 | నిజామాబాద్-కామారెడ్డి

చేయూత నిస్తే అందనంత ఎత్తుకు

ప్రతికూల పరిస్థితుల్లో సైతం ప్రతిఅంశంలో పాజిటివిటీ తీసుకోవాలి

- ఫ్యామిలీ, సమాజం సపోర్ట్ ఇస్తే మహిళలు మరింత రాణించగలరు
- నిజామాబాద్ జిల్లా జడ్జీ కుంచాల సునీత
- మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూ

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్, కంఠేశ్వర్

'మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. వారు ప్రవేశించలేని రంగమంటూ లేదు. ఇంకా చాలా మంది మహిళలకు సైతం వారు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు తపన పడుతుంటారు. కానీ వారికున్న పరిమితులు, కుటుంబాల పరిస్థితుల వల్ల ఇంట్లోనే ఉండిపోతున్నారు. మహిళలకు చేయూతనిస్తే వారు అందనంత ఎత్తుకు ఎదుగుతారు. మహిళలు సైతం ప్రతికూల పరిస్థితుల్లో సైతం అందుబాటులో ఉన్న అన్ని అంశాలను పాజిటివిటీగా తీసుకొని ముందడుగు వేయాలి. సమస్యలున్నాయని అనుకుంటే ఏమీ సాధించలేము. సాధించాలనే తపన ఉండి అందుకు తగ్గట్టు కార్యాచరణ రూపొందించుకుంటే అనుకున్నవన్నీ సాధ్యమవుతాయని' నిజామాబాద్ జిల్లా జడ్జీ కుంచాల సునీత అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధులు మీస మధు, రాజుకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తాను న్యాయవవస్థలోకి వచ్చేందుకు గల కారణాలు, చేసిన కృషి, న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికల కోసం, మహిళల కోసం చేపడుతున్న పలు అంశాలను నవతెలంగాణతో పంచుకున్నారు. ఆ విశేషాలు వారి మాటల్లోనే..



మిగతా 3లో..

స్త్రీనిధిలో భిక్కనూర్ మండల సమాఖ్యకు ప్రథమ అవార్డు

నవతెలంగాణ-భిక్కనూర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో భిక్కనూర్ మండల సమాఖ్యకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాస్థాయి ప్రథమ అవార్డును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా ఏపీఎం శ్రీనివాస్, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ పద్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి విజయ శుక్రవారం అందుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్త్రీనిధి ద్వారా 100శాతం రుణాలు అందజేసి రికవరీ సక్రమంగా చెల్లించారని, పాడి గేదెలు, పెరటి కోళ్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్‌ల ద్వారా రుణాలు అందించి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నందుకు ఈ అవార్డును అందజేసినట్టు ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

చదువే గేమ్ చేంజర్..

- గ్రామాల అభివృద్ధిలో ఆమెదే పైచేయి
- నేడు మహిళా దినోత్సవం సందర్భంగా



నవతెలంగాణ-ఆర్మూర్

అవనిలో సగమైన అతివలు కుటుంబ బాధ్యతలలోను పాలుపంచుకుంటున్నారు. పురుషులతో సమానంగా కుటుంబ భారాన్ని మోస్తున్నారు ఉపాధి అవకాశాలలో మేము సైతం అంటూ వివిధ ఉద్యోగాలు, పనుల్లో, వ్యాపారాల్లో కొనసాగుతున్నారు అవకాశాలను అందిపుచ్చుకుంటూ అన్ని రంగాలలో రాణిస్తున్నారు.

క్రీడల్లో నారీమణులు...

క్రీడల్లో రాణిస్తూ ఇందూరు కీర్తిని విశ్వయుక్తం చేశారు ఈ అతివలు తాము ఎంచుకున్న క్రీడల్లో సత్తా చాటుతూ ఎందరో యువతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి సాధన చేసి అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. బాక్సింగ్లో నిఖిత్ జరీన్, హాకీలో ఎండల సౌందర్య, జిల్లాలోని రెంజల్ మండలం కిసాన్ నగర్ తండాకు చెందిన గుగులోత్ సౌమ్య ఇలా ఎందరో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.

గ్రామాల అభివృద్ధిలో....

పల్లె సీమలే పట్టు కొమ్మలు అన్నారు గాంధీజీ. అదే తోవలో గ్రామాల అభివృద్ధిలో మహిళ సెక్రటరీల పాత్ర ఎంతగానో ఉంటుంది. చదువు అనేది ప్రతి ఒక్కరికి గేమ్ చేంజర్ లాంటిదని, చిన్న వయసులో అన్ని రంగాల్లో మహిళలు తిరుగులేని విజయాలు సాధిస్తారు. ఆర్మూర్ మండలంలోని పలు గ్రామాల్లోని గ్రామపంచాయతీ సెక్రటరీలుగా మహిళలు సేవలను అందిస్తున్నారు. మండలంలోని పతేపూర్ గ్రామానికి రమ, మంతిని గ్రామానికి భార్గవి, అంకాపూర్ గ్రామానికి హారిక, ఇసాపల్లి గ్రామానికి ప్రియాంక , సుర్బిర్యాల్ గ్రామానికి సంధ్య, గోవింద్‌పేట్ గ్రామానికి సుకన్య విధినిర్వహణలో సేవలను అందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

గ్రామాల్లో మహిళ సెక్రటరీల సేవలు...

గ్రామ అభివృద్ధిలో సెక్రటరీల పాత్ర ఎంతగానో ఉంటుంది. ముఖ్యంగా మహిళ సెక్రటరీలు నిర్విరామ సేవలు అందిస్తున్నారు. గ్రామాల్లో పన్నుల వసూళ్ళ, శానిటేషన్, మొక్కల పెంపకం, వాటి సంరక్షణ, డ్రింకింగ్ వాటర్, వీధి దీపాలు, మెయింటెనెన్స్ లాంటివి చూస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

సర్పంచులుగా సైతం....

నియోజకవర్గం వర్గ పరిధిలోని నందిపేట్, ఆర్మూర్, మాక్లూర్ మండలాల పరిధిలోని పలు గ్రామాలలో మహిళలు సర్పంచులుగా గెలిచి అభివృద్ధికి పాటుపడ్డారు. 20 13 సంవత్సరం , 20 19 సంవత్సరాలలో మండలంలోని అంకాపూర్ గ్రామానికి సిరిసిల్ల పుష్ప, మచ్చర్ల పూజిత, మిర్జాపల్లి గ్రామానికి యల్ల ఇందిరా, సౌడ సాయిలత, సురిర్యాల్ గ్రామానికి ఇట్టెడి భారతి, సట్లపల్లి సవిత, మచ్చర్ల గ్రామానికి బొడ్డు గంగామణి మంతిని మెట్టు మౌనిక, మగ్గిడి గ్రామానికి చింత సరస్వతి , సుద్ధపల్లి సుమలత, కోమన్ పల్లి గ్రామానికి అబ్బ గోని అనురాధ, పిప్రి గ్రామానికి ఆశాపురం దేవి, గగ్గుపల్లి భూగొల్ల లీనా, గోవింద్‌పేట్ గ్రామానికి బండమీది జమున, దేగాం గ్రామానికి గడ్డం సరోజ, అందాపూర్ పుట్ట లక్ష్మి, ఇస్సపల్లి గ్రామానికి దార్ల దీవెన, మున్సిపల్‌లో విలీనం కాకముందు పెర్కిట్ కొటార్ మోర్ సర్పంచ్ గా లక్కారం విజయలక్ష్మి మహిళ సర్పంచులుగా సేవలందించారు.

మహిళ.. కుటుంబానికి సెక్యూరిటీ

- నిజామాబాద్ బిడబ్ల్యూఓ రసూల్ బి



నవతెలంగాణ -కంఠేశ్వర్

మహిళలు ఇంటికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలి. మహిళ అంటే ఒక కుటుంబానికి సెక్యూరిటీ. కుటుంబం బాగుండాలని కోరుకునేవారు. మానసికంగా సపోర్టు చేయాలి. తల్లిని పిల్లలు గౌరవించాలి. ప్రతి దాంట్లో చిన్న పిల్లలు, మహిళలపై ఇన్వెస్ట్ చేస్తే బాగుంటుంది. చిన్ననాటి నుండే పిల్లలకు మహిళల చట్టాలపై అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లలకు హద్దులను నేర్పించాలి. మంచి చెడు చెప్పాలి. పనిచేయడం నేర్పించాలి. మహిళల రక్షణకు కేవలం చట్టాలే సరిపోవు. మహిళల పట్ల కుటుంబ వ్యవస్థలోనే మార్పులు జరగాలి. స్వయంకృషితో ప్రస్తుత సమాజంలో ఎదగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అందుకనుగుణంగా ప్రభుత్వం సైతం మహిళలు స్వయంకృషిగా ఎదిగేందుకు అన్ని విధాల కృషి చేస్తుంది. తల్లిదండ్రులు చిన్నతనం నుండే బాలుడైన, బాలిక అయిన ఇద్దరినీ ఒకేలా చూడాలి. వారిద్దరి మధ్య వ్యత్యాసం చూపడం వల్లే ఇంట్లో నుండి బయటకు వెళ్లిన బాలురు కూడా బయటవారితో అలాగే ప్రవర్తిస్తారు. కాబట్టి చిన్నతనం నుంచి మంచి అలవాట్లు మంచి గుణాలు నేర్పించాలి.

మహిళల చదువుతోనే సమాజాభివృద్ధి

- నిజామాబాద్ అర్బన్ సిడిపిఓ సౌందర్య



నవతెలంగాణ-కంఠేశ్వర్

చిన్ననాటి నుండే ఆడ, మగ అని భేదభావం లేకుండా చదివించాలి. మహిళలు ఏ రంగంలోనైనా రాణించాలంటే విద్య నేర్చుకోవడం చాలా ముఖ్యం. విద్యావంతురాలు అయినప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి పథంలో ఉంటుంది. నేడు మహిళలు ప్రతినిత్యం ఇంటా, బయట అనేక విధులు నిర్వహిస్తున్నారు. ఆఫీసుల్లోనూ ఇంట్లోనూ మహిళలు ఎక్కడ పనిలో భారం అని భావించకుండా సమతుల్యంగా పనులు నిర్వహిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించటం లేదు. దీంతో అనేక శారీరక రుగ్మతలు తలెత్తుతున్నాయి. ఆకాశంలో సగం అవకాశాల్లో సగం ఇలా అన్నింటిలో సగమై సమాజంలో నిలదొక్కుకుంటున్న ఎందరో మహిళా మూర్తులు నేడు ఆదర్శంగా నిలుస్తున్నారు. మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తూ చరిత్రలో మహిళలకు ఒక రోజు జరుపుకునే పండగ ఈ మహిళా దినోత్సవం. నిజామాబాద్ జిల్లా ప్రజలకు మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు.

లక్ష్యంతో ముందుకెళితేనే అనుకున్నది సాధ్యం

- నోవా లైఫ్ హాస్పిటల్-ఎంబిబిఎస్ ఎండి (ఓబిజెవై)
- ఎఫ్ఆర్ఎం ప్రసూతి వైద్య నిపుణులు, ఇన్ ఫర్టిలిటీ స్పెషలిస్ట్ దీపమాలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతి సంవత్సరం మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటారు కానీ నేడు మహిళలకు స్వతంత్రం లేకుండా పోతోంది. స్త్రీని గౌరవించడం అందరి బాధ్యత. మన స్త్రీ శక్తులుగా సరోజినీనాయుడు, కిరణ్ బేడీ, జ్యోతిబాపూలే, వివిధ రంగాల్లో రాణిస్తున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నిజామాబాద్ జిల్లా జడ్జ్ సునీత కుంచాల, నిజామాబాద్ ఇన్చార్జి సిపి సింధు శర్మ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క మహిళ అన్ని రంగాలలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్త్రీ లేనిదే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. అన్ని రంగాలలో మహిళలు ముందుండి పోరాడాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళలు దేశానికి ఒక దిక్సూచి. మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం. అనునిత్యం మహిళలు, చిన్నారులపై ఏదో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయి. వీటిని ఆపాల్సిన బాధ్యత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలదే. ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు వేయాలి. అప్పుడే నేరాల నియంత్రణ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వాలు మహిళల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత మహిళలకు చదువు చాలా ముఖ్యం. మంచిగా చదివి స్వతహాగా పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుంది. తల్లిదండ్రుల కృషితోనే మెడిసిన్ చదివి మంచి డాక్టర్ గా పేరు పొందాను. మహిళలకు తప్పనిసరిగా ఓ లక్ష్యం ఎంచుకొని ముందుకు వెళ్తే జీవితంలో అనుకున్నది సాధిస్తారు.

మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏమీలేదు

- ఎంబీబీఎస్, డిడివిఎల్ చర్మవ్యాధుల, కాస్మోటాలజీ వైద్య నిపుణురాలు డాక్టర్ హేమాచక్రపాణి



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా మహిళలందరికీ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ ప్రపంచంలో స్త్రీ శక్తి చాలా గొప్పది అని అంటారు. తాను కరిగి ఇంకొకరికి వెలుగునిచ్చేది స్త్రీ. ఎన్నో రూపాలలో సమాజాన్ని, ఇంటిని చక్కబెడుతుంది. ఇలాంటి స్త్రీ మూర్తిని గౌరవించాల్సిన అవసరం నేటి నవ సమాజంలో ఎంతైనా ఉంది. కానీ రోజురోజుకు మహిళలపైన అఘాయిత్యాలు, హత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వాలు వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా చట్టాలను పక్కాగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. అనునిత్యం ఏదో ఒక చోట మహిళలపై హత్యలు, చిన్నారులపైన లైంగికదాడులు సైతం చేసిన ఘటనలు దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఉన్న చట్టాలను పటిష్ట పరిచి తక్షణమే చర్యలు తీసుకోవాలి. అలాంటప్పుడే మహిళలకు ఒక నమ్మకం ఉంటుంది. మహిళ లేనిదే పురుషులకు మనుగడ లేదు. ఇతర దేశాల్లో మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరిగితే ఎలాగైతే శిక్షలు విధిస్తున్నారో అదేవిధంగా మన దేశంలో కూడా అలాంటి చట్టాలు తీసుకువచ్చి శిక్షలు విదిస్తే నేరాలు జరగకుండా ఆపే అవకాశం ఉంటుంది. కావున ఏదైనా ఘటన జరిగితే మహిళలందరూ ఏకమై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి మహిళలకు ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు పరచి మహిళలకు న్యాయం చేయాలి.

వ్యవసాయ అధికారిగా పనిచేయడం సంతృప్తినిస్తుంది

- మండల వ్యవసాయ అధికారి దేవిక



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

వ్యవసాయ అధికారిగా పనిచేయడం సంతృప్తిని ఇస్తుంది. అగ్రికల్చర్ బీఎస్సీ చదవడంతో వ్యవసాయ అధికారి ఉద్యోగాన్ని సాధించాను. తండ్రి తల్లి కష్టపడి చదివించారు. తల్లి కూలి పని చేయగా చదువుల కోసం తండ్రి దుబాయ్ వలస వెళ్లారు. మొదటగా మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా సిరికొండ మండలంలో పది నెలలు పనిచేశారు. ప్రతిరోజు ఇంటి, వంట పని ఉద్యోగం యుద్ధంలాగా ఉంటుంది. ఉద్యోగం, ఇంటి పని సంతృప్తిగా చేసుకుంటాను. తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్‌లో ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నాను. వ్యవసాయదారులకు ఓపికతో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, పంట పొలాలకు వెళుతూ సలహాలను సూచనలను ఇస్తాను.

మహిళలకు చదువే ముఖ్యం

- విద్యార్థి దశ నుంచే హక్కులపై అవగాహన కల్పించాలి
- స్నేహ సొసైటీ అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి



నవతెలంగాణ-కంఠేశ్వర్

మహిళలకు చదువు ముఖ్యం, విద్యార్థి దశ నుండే మహిళలకు అవగాహన కల్పించాలి.. తద్వారనే జీవితంలో ముందుకు కొనసాగే అవకాశాలు ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాలోని మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి దశలోనే మహిళలకు ఉండే హక్కులు, సమాజంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలని అవగాహన కల్పిస్తూ, పుస్తక పరిజ్ఞానంతో పాటు మానసికంగా దృఢంగా ఉండే విధంగా విద్యార్థి దశలోనే ఉపాధ్యాయులే సూచించాలి. విద్యార్థి దశలో ఆటలు, ఆడడంతో మనోధైర్యం, శారీరక దృఢత్వం ఏర్పడుతుంది. చిన్నతనంలో నేర్చుకున్నవే ఒక స్థాయికి వచ్చినప్పుడు అన్ని నిలబెట్టుకోగలుగుతారు. శారీరక ధృడత్వాన్ని ఆటలు మెరుగు పరుస్తాయి. కొన్నింటికి ప్రభుత్వమే కచ్చితమైన, నిర్ణయాలు, నిబంధనలను ఏర్పాటు చేయాలి. స్కూల్ లైఫ్, కాలేజ్ లైఫ్ లోనే విద్యార్థులు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారు. కనుక విద్యా సంస్థలలోనే, విద్యార్థి దశలోనే మంచి చెడులతోపాటు మహిళల హక్కులపై అవగాహన కల్పించడంతోనే తరువాత జీవితంలో వారికి అవి చాలా ఉపయోగపడతాయి.

మహిళ చదువుతోనే సమాజాభివృద్ధి

- ఎంబిబిఎస్, ఎండి (ఏఐఐఎంఎస్ న్యూఢిల్లీ ఎఫ్ ఆర్ఎం ఎండిజిఎస్ (జర్మనీ)
- ఫెలో ఇన్ మినిమలి ఇన్వేసివ్ గైనకాలజీ డాక్టర్ ఎల్. అర్చన



నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతి మహిళ తల్లి కావాలని కోరుకుంటుంది. ఇప్పుడున్న పరిస్థితులలో పెళ్లి అయిన తర్వాత ఓ మహిళ తల్లి కావడం కోసం ఎన్నో శారీరక సమస్యలు ఉన్నప్పటికీ వంశం కోసం తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి ఓ బిడ్డకు జన్మనిస్తుంది. అదే మహిళ గొప్పతనం. అలాంటి మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఈ రోజుల్లో మహిళలను చిన్న చూపుతో చులకన భావనతో చూస్తూ కించపరచడం, హింసించడం అత్యాచారాలకు పాల్పడడం, లైంగిక వేధింపులకు గురిచేయడం, పసిపిల్లల నుంచి పడితే ముసలి వారి వరకు ఏదో రకంగా బాధింపబడుతున్నారు. ఇలా జరగకుండా ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టాలను తీసుకురావాలి. సమాజంలో మహిళల పట్ల గౌరవంగా ఉండే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. పాఠశాలలో చదువుకునే స్థాయి నుంచి ఒక సబ్జెక్టుగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై పిల్లలకు తెలిపేలా పాఠశాలలో బోధించే విధంగా అవగాహన కల్పించేలా కృషి చేయాలి. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ఎదగాల్సిన అవసరం ఉంది. మహిళలు దేశానికి దిక్సూచి, మహిళలకు చట్టాలపై అవగాహన తప్పకుండా ఉండాల్సిన అవసరం ఉంది. మహిళలు ఏ రంగంలోనైనా రాణించాలంటే విద్య నేర్చు కోవడమే చాలా ముఖ్యం. మహిళలు విద్యావంతురాలు అయితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి పథంలో ఉంటుంది. విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని, ఆడపిల్లలను కూడా ఉన్నత చదువులు చదివించాలి. బాలికల, మహిళల సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి.

మహిళలు సమాజానికి వెన్నుముక

- లింగ సమానత, మహిళా సాధికారతలో ముందడుగు వేయాలి
- మహిళల కృషిని గౌరవించాలి
- సిడిపిఓ పద్మ భార్గవి



నవతెలంగాణ-ఆర్మూర్

ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల కృషిని గౌరవించేందుకు, వారి హక్కుల కోసం చైతన్యం కలిగించేందుకు ప్రత్యేకమైన రోజు. నేడు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని లింగ సమానత, సమాజ పురోగతికి మూలస్తంభం అనే సిద్ధాంతాన్ని ప్రోత్సహించే ఈ రోజున, మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి, వాటిని అధిగమించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవడం ఎంతో అవసరం అని,. సమాజ నిర్మాణంలో, కుటుంబ వ్యవస్థలో, వృత్తిపరంగా, రాజకీయంగా, వ్యాపార రంగంలో మహిళలు అనేక కీలక పాత్రలు పోషిస్తున్నారు. లింగ సమానత, మహిళా సాధికారత వంటి అంశాల్లో సమాజం ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. ఈ సంవత్సరం లింగసమానత్వం థీమ్‌ను అంతర్జాతీయ మహిళా దినోత్సవం కోసం ఎంపిక చేశారు. దీని ఉద్దేశ్యం లింగ సమానత సాధన కోసం వేగంగా, సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పడం. మహిళల సాధికారత కోసం విద్య, ఉపాధి, ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబన, రాజకీయ, సామాజిక భాగస్వామ్యం వంటి రంగాల్లో మరింత పురోగతి అవసరమని ఈ సందేశం స్పష్టం చేస్తోందని అన్నారు. లింగ వివక్షను తొలగించేందుకు ప్రభుత్వాలు, సంస్థలు, సామాజిక వ్యవస్థలందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. మహిళలు, కుటుంబ వ్యవస్థలోనే కాకుండా, విద్య, శాస్త్రసాంకేతిక రంగాలు, రాజకీయాలు, వ్యాపారం, కళలు, క్రీడలు, పరిపాలన వంటి అనేక రంగాల్లో అపారమైన కృషి చేస్తున్నారు. కానీ, వారి కృషికి తగిన గుర్తింపు లభించడానికి ఇంకా దూరమే. మహిళల సాధికారతకే దేశ అభివృద్ధికి పునాది. వారికి సమాన అవకాశాలను కల్పించాలి. మహిళలపై వివక్షను తొలగించి, న్యాయమైన హక్కులు, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉంది. కేవలం ఒక రోజే మహిళల విజయాలను కొనియాడి మరిచిపోకుండా, ప్రతి రోజూ మహిళల కృషిని గౌరవించే సమాజాన్ని నిర్మించడమే అసలైన పురోగతి. అని అన్నారు. మహిళా సాధికారతను ప్రోత్సహించేందుకు కొన్ని కీలక చర్యలను అమలు చేయడం అత్యంత అవసరం. మహిళల భద్రత, గౌరవం, అవకాశాలను పెంపొందించేందుకు చట్టాలు, విధానాలను సమర్థంగా అమలు చేయాలని. ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, కేవలం ప్రాథమిక స్థాయిలోనే కాకుండా ఉన్నత చదువులకు ప్రోత్సహించడం ద్వారా వారికి మెరుగైన భవిష్యత్తును అందించవచ్చు. గృహహింస, లైంగిక వేధింపులు, లింగ వివక్ష వంటి సమస్యలను అరికట్టేందుకు కఠిన చట్టాలను రూపొందించాలి. మహిళా స్వయం ఉపాధిని ప్రోత్సహించి, ఆర్థిక స్వావలంబన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. నాయకత్వ స్థాయిలో ఎదిగేందుకు, వారి ప్రతిభను చాటేందుకు సమాజం తగిన మద్దతు అందించాలి. ఈ మహిళా దినోత్సవం మనందరిని లింగ సమానత కోసం మరింత వేగంగా చర్యలు తీసుకోవాలని ప్రేరేపిస్తోంది. సమాజంలో ప్రతి మహిళకు గౌరవం, భద్రత, సమాన అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవాలి. నేడు చేపట్టే చిన్న చిన్న చర్యలు రేపటి సమానమైన సమాజానికి బాటలు వేస్తాయి. మహిళల ఎదుగుదలతోనే సమాజ పురోగతి సాధ్యమని గుర్తించి, సమానత్వం కోసం పని చేయాల్సిన బాధ్యత మనందరిది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రతి ఒక్కరూ మహిళల హక్కుల కోసం ఆలోచించాలి, మహిళలకు అండగా నిలవాలి, వారి విజయాలను గౌరవించాలి. మహిళలు సమాజానికి వెన్నెముక. వారి కృషికి గౌరవం తెలుపుతూ, వారికి మరిన్ని అవకాశాలను అందించేందుకు కృషి చేద్దాం అని, అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

చేయూతనిస్తే అందనంత ఎత్తుకు

మొదటి పేజీ తరువాయి..

న్యాయవ్యవస్థలోకి ఎలా వచ్చారు..?

మాది ఆంధ్రాలోని విశాక. ఒంగోలులో ఇంటర్ వరకు విద్యాభ్యాసం చేశా. తర్వాత పెండ్లయింది. ఒక యేడాది గ్యాప్ తర్వాత చదువుకుంటా అంటే తండ్రి, భర్త సపోర్ట్‌తో ఆంధ్రాయూనివర్సిటీ నుంచి డిస్టెన్స్‌లో బీఏ పూర్తి చేశా. మా ఆడపడుచు జడ్జిగా పని చేసేవారు. సెలవుల సమయంలో వారి ఇంటికి వెళ్లినప్పుడు ఆమెకు పని పట్ల ఉన్న నిబద్ధత, ప్రోటోకాల్, తనకిస్తున్న గౌరవం చూశా. సొసైటీకి ఏదైనా చేయాలనే సంకల్పంతో లా చేయాలని అనుకున్నా. ప్రవేశ పరీక్ష రాసేందుకు వెళ్లే సమయంలో పెద్ద తుఫాన్. ఆ సమయంలో నాకు ఐదు నెలల పాప ఉంది. నెల్లూర్‌లో సెంటర్ పడితే అతికష్టం మీద వెళ్లి ఎంట్రన్స్ ఎగ్జామ్ రాసి లా కోర్సు పూర్తి చేశా. 3 సంవత్సరాల తర్వాత ఎల్ఎల్ఎం చేశాక ప్రాక్టీస్ కూడా చేయలేదు. నేరుగా జడ్జి కావాలని ప్రతేడాది పడ్డ నోటిఫికేషన్‌లను అటెంప్ట్ చేశా. మొత్తం 8 సార్లు ప్రయత్నిస్తే.. 8వ ప్రయత్నంలో జిల్లా జడ్జి అయ్యా.

ఎదురైన ఇబ్బందులు..?

చదువుకునే సమయంలో మా అత్తమామతో పాటు భర్త సపోర్ట్‌గా నిలిచారు. ఫైనాన్షియల్‌గా వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ అయినప్పటికీ నాకంటే ఒక లక్ష్యం ఏర్పరుచుకున్నా. అయితే జడ్జి కావాలి.. లేకుంటే మంచి గృహిణిగా మారాలనే లక్ష్యం ఎంచుకున్నా. ఇందుకోసం దాదాపు పదేండ్ల పాటు కష్టపడ్డ. ప్రతేడాది నోటిఫికేషన్‌లు పడ్డ సమయంలో నోట్స్ ప్రిపేర్ చేసుకుంటూ ప్రయత్నం చేశా. 5 సార్లు జూనియర్ సివిల్ జడ్జి, మూడు సార్లు జిల్లా జడ్జి కోసం పరీక్షలు రాశా. 8వ ప్రయత్నంలో జిల్లా జడ్జిగా ఎంపికయ్యా. ప్రయత్నం చేసే సమయంలో విఫలమయ్యానని నిరాశ చెందలే. నన్ను నేను సన్నద్ధం చేసుకున్నా. ఇంటిపని, వంట పని చేసి పిల్లలు పడుకున్నాక రాత్రి పది గంటల నుంచి చదువుకుంటూ ప్రయత్నిస్తే ప్రస్తుతం ఈ పొజిషన్‌లో నిలిచా.

ఎక్కువ లక్ష్యాలు ఎంచుకుంటే అనర్థాలు..

మహిళలు రాణించాలంటే ముఖ్యంగా ఒకటి లేదా రెండు లక్ష్యాల్లే ఎంచుకొని ప్రయత్నించాలి. దేంట్లో మనకు ప్రవీణ్యం ఉంది.. ఏది సాధించే అవకాశాలు ఉన్నాయో ఒక గోల్‌గా ఎంచుకోవాలి. దాన్ని సాధించుకునే తపన ఉండాలి. మనకి ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఉన్నా.. ప్రతిదాని నుంచి పాజిటివిటీ తీసుకోవాలి. సమస్యలున్నాయని అనుకుంటే సాధించలేము. అందరిలాగే నేను కూడా చాలాసమస్యలు ఎదుర్కొన్నా. కుటుంబ విషయాల్లో కానీ ఇతరాత్ర అంశాల్లో సైతం ఇబ్బందులు పడ్డా. అందరినీ బ్యాలెన్స్ చేసుకుంటూ హార్డ్ వర్క్ చేసి నిరూపించుకున్నా. చదవలేము అనుకుంటే చదవలేం. కానీ చదవగలం అనుకుంటే సాధించు కుంటాం. మా పిల్లలు.. స్కూల్‌కు వెళ్లే వయస్సు నుంచి చదువు ప్రారంభిస్తే.. కాలేజీ సమయానికి ఉద్యోగం వచ్చింది. అందరికీ 24 గంటల సమయమే ఉంటుంది. కానీ ప్లాన్ ప్రకారం సద్వినియోగం చేసుకుంటూ ఏయే సమయానికి ఏమేం చేయాలని చూసుకుంటూ సాధిస్తాం.



పెండ్లితో సర్వం అయిపోయినట్టు కాదు..

చాలా మంది మహిళలు పెండ్లయితే ఇక తమతో ఏమీ కాదని భావిస్తుంటారు. పెండ్లి కాగానే సర్వం అయిపోయినట్టు కాదు. ప్రతికూలతలను ఎలా అధిగమించాలో ఆలోచన చేయాలి. అక్కడే నిలిచిపోతే చరిత్ర ఎలా సృష్టించగలం. ప్రశ్నించడం నేర్చుకోవాలి. మనకు మనం రక్షించుకునేలా ఉండాలి.

ఆడ, మగ పిల్లలను సమానంగా చూడాలి..

ఆడపిల్లలను ఎవరైనా వేధిస్తే.. ఇంట్లో వారికి చెప్పేందుకు ఇష్టపడరు. చెప్తే స్కూల్ మానిపించేస్తారనే భయం. యువతులు చెప్తే.. వాడు చూస్తున్నాడని నీకెలా తెలుసు..? నువ్వు చూడందే వాడు వస్తాడా అనే ప్రశ్నలు వేస్తే వారు ఎన్నటికీ చెప్పలేక వారిలో వారు కుమిలిపోతారు. అదే వారు చెప్పినప్పుడు వారికి అండగా నిలబడితే.. వారు ఎవరినైనా ఎదురిస్తారు. మన ఆడపిల్లలను మనం నమ్మాలి. వారితో స్నేహంగా మెలగాలి. వారికి సంబంధించిన అన్ని విషయాలు షేర్ చేసుకునేలా తల్లిదండ్రులు చొరవ చూపి వారికి నమ్మకం, భరోసా కల్పించేలా ఉంటే వారు అన్ని విషయాలు చెప్తారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలి. ఆడ పిల్లను ఇంట్లోనే ఉంచి మగపిల్లాడు బయటకు వెళ్లేందుకు అవకాశం కల్పిస్తే.. అప్పుడే వారికి కొమ్ములు వచ్చినట్టు చేస్తారు. ప్రతి ఇంట్లో ఆడ, మగ సమానమని మన ఇంటి నుంచే అవగాహన కల్పిస్తే సమాజం మారుతుంది.

న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేయూత..

న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు సెల్ఫ్‌డిఫెన్స్ కోర్సు నేర్పించి ఒకేసారి ప్రదర్శించి రికార్డు సృష్టించాం. కొన్ని స్కూళ్లలో మరుగుదొడ్లు సరిగ్గా లేవు. వాటర్ ఫెసిలిటీ లేక ఇబ్బందులు పడుతున్నారు. బాలికలు బాత్‌రూం వెళ్లేందుకు ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కానీ బాత్‌రూంలు నిర్మించేంత ఆర్థిక వనరులు మా వద్ద లేవు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి పిరియడ్స్ వస్తే ఎలా.. అందుకే దాతల సాయంతో స్కూళ్లలో బాలికల కోసం సానిటరీ నాప్‌కిన్ వెండింగ్ మిషన్‌లను ఏర్పాటు చేస్తున్నాం. అప్పటికప్పుడు వారికి అందుబాటులో ఉండేలా స్కూళ్లల్లో, గురుకులాల్లో ఏర్పాటు చేయిస్తున్నాం. తొలుత కోర్టులోనే ఇలాంటి మిషన్ ఏర్పాటు చేశాం. కానీ మహిళా సిబ్బంది ఎవరూ వినియోగించుకోలేదు. సిగ్గుపడ్డారు. దీంతో కోర్టులోని ఆడవారికి, మగవారికి కలిపి సమావేశం ఏర్పాటు చేశాం. ప్రతి మగవాడికి తల్లి, భార్య, చెల్లి, కూతురు అందరూ ఉంటారు. ఒక స్త్రీ తల్లి అవుతుంది. ఒక బిడ్డకు జన్మనిస్తుంది అంటే నెలసరి లేకుంటే ఎలా సాధ్యం. ఇంతమంచి వరం మనకు ఇస్తే.. దాని విషయంలో సిగ్గుపడటం ఎందుకు. ఏదైనా ప్రారంభంలో ఇబ్బంది ఉంటుంది కానీ తర్వాత అలవాటు అయితే దాని గురించి పట్టించుకునే వారు ఉండరు. అందుకే స్కూళ్లల్లో బాలికల నెలసరి వస్తే వారి కోసం అప్పటికప్పుడు నాప్‌కిన్ అందజేసేందుకు వెండింగ్ మిషన్ అందజేశాం. 5 రూపాయలు, 1 రూపాయి కాయిన్ వేస్తే సానిటరీ న్యాప్‌కిన్ వస్తుంది. బోధన్‌లోని రిటైర్డ్ టీచర్ సరోజనమ్మ ఆర్థిక సాయం చేస్తున్నారు. వీరితో పాటు పలువురు దాతలు సైతం ముందుకు వస్తున్నారు. ఇప్పటి వరకు 19 సెంటర్‌లలో ఏర్పాటు చేశాం. సెక్స్ వర్కర్స్‌కి సైతం వారు వారి వృత్తిలో నుంచి బయటకు వచ్చేందుకు 30 మందికి టైలరింగ్ శిక్షణ ఇస్తున్నాం. దాతల సహకారంతో వీరికి కుట్టు మిషన్‌లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ట్రాన్స్ జెండర్స్‌కు సైతం ఉపాధి కల్పించేలా కృషి చేస్తున్నాం.

మనల్ని మనం గౌరవించుకోవాలి

మహిళలు ఎక్కడ ఉన్నా.. తనకు తాను ఒక గుర్తింపు ఇచ్చుకోవాలి. నేను మహిళను.. నా వల్ల ఏమీ కాదు అనే ఆలోచన వదిలేయాలి. ఏ పనైనా చేయగలననే నమ్మకం, ధైర్యం మనకు ఉండాలి. మహిళా సాధికారత అంటే అనే భాష్యాలు ఉన్నాయి. కానీ మహిళగా మనల్ని మనం గౌరవించుకోడం అత్యంత ముఖ్యం. మన పరిధిలో మన పనిని మనం గౌరవప్రదంగా చేసుకుంటూ వెళ్లాలి. ప్రతి ఒక్కరికీ ఒక టాలెంట్ ఉంటుంది. దాంట్లో రాణించేందుకు కృషి చేయాలి. పెండ్లి ఒక అడ్డంకిగా భావించొద్దు. ఉన్న పరిస్థితులను మనకు అనుకూలంగా ఎలా మార్చుకోవాలనే ప్రతి మహిళ ఆలోచించుకోవాలి. అలా స్ట్రాంగ్‌గా ఉన్నప్పుడు చుట్టుపక్కన ఉన్న వారు సైతం మనకు అండగా నిలుస్తారు. ఒక కుటుంబాన్ని నడపడం కావొచ్చు.. ఒక డిపార్ట్‌మెంట్‌ను, ఒక రాష్ట్రాన్ని, ఒక దేశాన్ని నడపొచ్చు. మహిళలందరికీ కూడా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

అదే విధంగా మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న మగవారికి సైతం ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా. బయటకు వస్తున్న ప్రతి మహిళకు ఒక తండ్రి, అన్న, భర్త, తమ్ముడు ఇలా ఎవరో ఒకరు మహిళలను సపోర్ట్ చేస్తుంటారు. అలా సపోర్ట్ చేస్తున్న వారందరికీ సైతం మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా.

చాలా మంది మహిళలు కుటుంబాలను నడుపుతుంటారు. భార్యను ఒక మంచి పొజిషన్‌లో చూసుకోవాలనే భర్తలుంటారు. కూతురు మంచి స్థాయికి చేరాలని ప్రోత్సహించే వారు ఉంటారు. మహిళల వెన్నంటి నిలుస్తూ వారు ఎంచుకున్న రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్న పురుషులకు సైతం ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా.



సమాజానికి స్త్రీ శక్తి అవసరం

- మిషన్ భగీరథ భీంగల్ ఏఈ అమూల్య

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మహిళలు పూర్తిస్థాయిలో సామాజిక అవగాహన పెంచుకోవాలని భీంగల్ మండల మిషన్ భగీరథ ఏఈ అమూల్య అన్నారు. కుటుంబం, ఉద్యోగ బాధ్యతలకు సమన్యాయం చేసే సత్తా కేవలం మహిళలకు ఉందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వివరించారు. ఇప్పటికీ నైపుణ్యాలు కలిగి ఉన్న ఎందరో మహిళామణులు ఇంటికే పరిమితమవుతున్నారని, వారందరూ బయటకు రావాలని, సమాజాభివద్ధిలో భాగం కావాలని తెలిపారు.













అధికారుల సహకారంతో ముందుకెళ్తున్నా

- అంగన్వాడీ సూపర్వైజర్ ఎస్తేరు రాణి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

అధికారుల సహకారంతో ముందుకెళ్తున్నానని అంగన్వాడీ సూపర్వైజర్ ఎస్తేరు రాణి తెలిపారు. 'మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన నేను అంగన్వాడీ టీచర్ నుంచి సూపర్వైజర్‌గా ఎదిగాను. అంగన్వాడి టీచర్‌గా పనిచేసిన సమయంలో ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధతో పౌష్టికాహారాన్ని అందించి గర్భిణులకు పలు జాగ్రత్తలను తెలియజేశాను. అధికారుల మన్ననలు పొందాను.















నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | మార్చి 08, 2025 | www.navatelangana.com

గొర్రెల మందపై కుక్కల దాడి

- 11 గొర్రెలు మృతి, గాయపడ్డ 20 గొర్రెలు
- రూ.2 లక్షల నష్టం



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగపూర్ గ్రామంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేసిన ఘటనలో 11 గొర్రెలు మృత్యువాత పడగా, మరో 20 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. ఈఘటన నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగపూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బసకొండ బాలమల్లేష్ తన గొర్రెల మందను రోజులాగే గురువారం రాత్రి కొట్టంలో ఉంచాడు. శుక్రవారం తెల్లవారుజామున గొర్రెల కొట్టం వద్దకు వచ్చి చూడగా కుక్కలు మంద పై దాడి చేయడం చూసి వాటిని తరిమేశాడు.

వివరాలు మెయిన్‌లో..

ఇందిరమ్మ నమూనా ఇంటి పనులు నాణ్యతతో చేపట్టాలి



నవతెలంగాణ-దోమకొండ

ఇందిరమ్మ నమూనా ఇంటి పనులు నాణ్యతతో చేపట్టాలని జిల్లా పరిషత్ సిఈఓ చందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులు, మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని, గ్రామాలలో ఇంటి పన్నులు వసూలు చేయాలని, ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జ్యోతి, ఎంపిడివో ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పురోగతి వైపు బాటలు

- అఘాయిత్యాలకు లోనుకాకుండా స్వయంశక్తి సాధించాలి
- సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పద్మావతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రతి మహిళా అఘాయిత్యాలకు లోనుకాకుండా స్వయంశక్తి సాధించాలని, హింసకు గురైనప్పుడు గృహహింస చట్టం ద్వారా మహిళలకు కావాల్సిన రక్షణ, మనోవృత్తి పొందవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ పద్మావతి అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురోగతి వైపు బాటలు వేస్తున్నారని చెప్పారు. తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం అర్సపల్లిలోని కురుమ సంఘం భవన్‌లో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. న్యాయసేవాధికార సంస్థ పద్మావతి మాట్లాడుతూ.. మహిళలు పిండ దశ నుంచే దాడులు ఎదుర్కొంటున్నారని, మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలంటే ప్రతి మహిళా విద్యావంతురాలై ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని, తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మహిళలకు సంబంధించిన చట్టాల గురించి (పోక్సో యాక్ట్, భరణం, విడాకులు, గృహహింస చట్టం, వరకట్నం)కు సంబంధించిన పలు చట్టాలపై విద్యార్థినులకు వివరించారు. స్త్రీలకు పురుషులతో పాటు ఆస్తిలో సమాన హక్కు ఉందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన మహిళా ఉద్యోగులకు సత్కారం చేశారు. ఎన్నో త్యాగాలతో, ఎన్నో పోరాటాలతో మహిళలు సాధించుకున్న అనేక హక్కులపై నేడు ప్రపంచ వ్యాప్తంగా దాడి జరుగుతోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడులను తిప్పికొట్టేందుకు మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మహిళల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లైందన్నారు. దాడులు, అత్యాచారాలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. చట్టాలు ఎన్ని తీసుకొచ్చినా పటిష్టంగా అమలు కావడం లేదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే మనముందున్న ఏకైక మార్గమన్నారు. ఆ దిశగా మహిళల్లో చైతన్యం, విజ్ఞానం పెంపొందించే దిశగా కృషి చేయాలన్నారు. ఐద్వా జిల్లా సుజాత అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, అర్సపల్లి 15వ డివిజన్ కార్పొరేటర్ ముంచుకురు లావణ్య నవీన్, విడిసి అధ్యక్షులు తూట్కూర్ నర్సయ్య, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శిర్ప లింగం, డాక్టర్ షాబుద్దీన్, మహిళలు పాల్గొన్నారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న పల్లపు వెంకటేశ్



మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పలువురు

పాఠశాలలే దేవాలయాలు

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు

నవతెలంగాణ-సదాశివనగర్

విద్యార్థులకు పాఠశాలలే దేవాలయాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కల్వరాల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సమావేశానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావును ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం చదువు ఎంతో ముఖ్యమని అన్నారు. చదువుకోవడం ద్వారానే ఎంతోమంది ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని తెలిపారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు జై విష్ణువర్ధన్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం తన సొంత డబ్బులు ఒక లక్ష యాభై వేల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడిని ప్రత్యేకంగా అభినందించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలంలో సుమారు 200 కోట్ల రూపాయలతో ఒకటి నుండి ఇంటర్మీడియట్ వరకు పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి తరగతి గదిలో డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులను సన్మానించారు. డీఈవో రాజు, తహసిల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంఈఓ యోసేపు, విడిసి అధ్యక్షులు కుంట రాజిరెడ్డి, కుంట గంగారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ నోముల రూపేందర్ రెడ్డి, సిడిసి చైర్మన్ ఈర్షదుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంధ్యా నాయక్, మాజీ సర్పంచ్ ఎరపతి లింగారెడ్డి, పూర్వ విద్యార్థులు సందీప్, వడ్ల శ్రీనివాస్, రాజశేఖర్, ఎర్రవటి గంగారెడ్డి, తీగల నాగగౌడ్, కుంట అంజలిరెడ్డి, సాయికుమార్, సుబ్బారావు, సాకలి రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

బైకును ఢీకొట్టిన డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామానికి చెందిన బీడీ కమిషన్ ఏజెంట్ ఎన్. సత్యనారాయణను డీసీఎం డ్రైవర్ షేక్ వసీం ఖురేషి ఆ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ బైకును ఢీ కొట్టడంతో రెంజల్ ఎస్ఐ ఈ.సాయన్న తెలిపారు. డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి డీసీఎం స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. సత్యనారాయణ కాళ్ల చేతులకు గాయాలు కాగా ఆయనను ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు.

నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయి చైతన్య

- కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

నిజామాబాద్ పోలీసు కమిషనర్‌గా సాయి చైతన్య నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర డిజిపి జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం భారీగా పోలీసు అధికారులను బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా 2016 ఐపీఎస్ బ్యాచ్ పోతరాజు సాయి చైతన్యను నియమించింది. సాయి చైతన్య ప్రస్తుతం యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పని చేస్తున్నారు. గతంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన కల్మేశ్వర్ బదిలీ తర్వాత గత ఐదు నెలలుగా కమిషనర్ పోస్ట్ ఖాళీగా ఉంది. కామారెడ్డి ఎస్పీ సింధు శర్మను నిజామాబాద్ ఇంచార్జి సీపీగా ప్రభుత్వం నియమించింది. కాగా కామారెడ్డి ఎస్పీ ఇంటెలిజెన్స్ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కామారెడ్డి ఎస్పీగా 2015 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన రాజేష్ చంద్ర నియమితు లయ్యారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీగా పని చేస్తున్న రాజేష్ చంద్రకు కామారెడ్డి ఎస్పీగా నియమించారు.



నిజామాబాద్ నూతన సీపీ



కామారెడ్డి నూతన ఎస్పీ

వేసవికాలంలో నీటి కష్టాలు లేకుండా చూడాలి

నవతెలంగాణ-భిక్కనూర్

వేసవికాలంలో గ్రామాలలో నీటి కష్టాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిఎల్‌పిఓ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి, గుర్జకుంట, అంతంపల్లి గ్రామాలలో నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్, సాని టేషన్, కంపోస్ట్‌షెడ్, ఫ్రైడే డ్రైడే, క్రిమిటోరియం, గ్రామ పంచాయతీ టాక్స్ కలెక్షన్ రికార్డులు పరిశీలించారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీళ్లు పోయాలని, ప్రజా సమస్యలు గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. డిఎల్‌పిఓ శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డితో కలిసి హరితహారంలో మొక్కలకు నీళ్లు పోశారు. రామేశ్వర్‌పల్లి గ్రామంలో విద్యుత్ దీపాల మరమ్మతు పనులు పంచాయతీ కార్యదర్శి శ్యామ్ సిబ్బంది చేత బాగు చేయించారు. మల్లుపల్లి గ్రామంలో బోరు మోటర్ చెడిపోవడంతో పంచాయతీ కార్యదర్శి పద్మ బోరు మోటర్ బాగు చేయించారు. అంతంపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి భార్గవి నర్సరీ మొక్కలను పరిశీలించి, గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో డిఎల్‌పిఓ వెంట పంచాయతీ కార్యదర్శులు లక్ష్మి, బాలకృష్ణ, మండల పరిషత్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు 1036 మంది విద్యార్థులు గైర్హాజరు

- నిజామాబాద్‌లో 652..
- కామారెడ్డిలో 384 మంది విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. 652 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18,649 మంది విద్యార్థులకు గాను 17,997 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. మొత్తం 96.5 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని, ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం డిప్యూటీ సెక్రటరీలు యదగిరి, ఖాదర్ షరీఫ్ ధర్పల్లిలో రెండు పరీక్ష కేంద్రాలు, భీంగల్‌లోని రెండు పరీక్ష కేంద్రాలు, మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి సమీక్షించారు.

నిజామాబాద్ పట్టణంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్‌లో ప్రశ్న పత్రాల నిక్షిప్తం చేసిన విధానం పరిశీలించి కస్టోడియన్ ప్రశ్న పత్రాల పంపిణీని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ పరిశీలించారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 49 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు.. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లు, హైపవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని కంఠేశ్వర్ ఎస్సార్ జూనియర్ కళాశాలలు ఏ, బి కేంద్రాలను, దాస్‌నగర్‌లోని మహాత్మా జ్యోతిబపూలే జూనియర్ కళాశాల, మక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందిపేట్‌లోని మోడల్ జూనియర్ కళాశాల, ఐలాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి సమీక్షించారు. హైపవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల, సిఎస్ఐ జూనియర్ కళాశాల, నిర్మల హృదయ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి సమీక్షించారు. పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య రజీయుదిన్ అస్లాం, కనకమహాలక్ష్మి 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా హైపవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 5 పరీక్ష కేంద్రాలను, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ, యమున బృందం 21 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

కామారెడ్డి : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా, మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఇలాగే ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్‌లలో పరీక్ష ప్రశాంతంగా కొనసాగిందని తెలిపారు. పరీక్షలో 9337 మంది విద్యార్థులకు గాను 8953 మంది విద్యార్థులు హాజరయ్యారని, 384 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్‌లో 7347 మందికి గానూ 7116 మంది హాజరుకాగా, 231 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్‌లో 1990 మంది విద్యార్థులకు గానూ 1837 మంది హాజరు కాగా, 153 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించాలని, మాల్ ప్రాక్టీస్‌కు ఆస్కారం ఇవ్వకూడదని తెలిపారు.

అంగన్వాడీల సమస్యలన పరిష్కరించాలి

- లేకుంటే పోరాటాలు తప్పవు
- సీఐటీయూ నాయకుల పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పోరాటాలు చేయాల్సి వస్తుందని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ హాజరై మాట్లాడుతూ.. జిల్లాలో ప్రధానంగా అంగన్వాడీ ఆయాలు స్థానిక సమస్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ప్రధానంగా గత పది నెలలుగా మూడు ప్రాజెక్టుల పరిధిలో సెంటర్ వేతనాలు ఇవ్వకపోవడంతో అంగన్వాడీ టీచర్లు తమ వేతనాల నుంచి ఖర్చు పెట్టాల్సి వస్తుందని ఫలితంగా కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. పైగా బోధన్ తదితర ప్రాజెక్టులో మూడు నాలుగు సంవత్సరాల నుంచి గ్యాస్ బిల్లులు చెల్లించటం లేదని వీటికి తోడు పోపు సామాన్లు బిల్లులను ఆన్లైన్ బిల్లులను చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని వీటన్నిటితో పాటుగా విపరీతమైన పని భారాన్ని మోపటంతో పాటు సూపర్వైజర్ల వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. సకాలంలో బిల్లులు చెల్లించకుండా అంగన్వాడీలపై పని భారాన్ని మోపటంతో పాటు సెలవులను కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అంగన్వాడీలను బానిసలుగా చూస్తున్నారని ఆరోపించారు. అధికారులు తమ వైఖరిని మార్చుకోని యెడల అంగన్వాడీలు పోరాటం చేయాల్సి వస్తుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, కోశాధికారి చంద్రకళ, ఉపాధ్యక్షురాలు శివరాజమ్మ సహాయ కార్యదర్శి ఎలిజబెత్ రాణి, యమున, జిల్లా కమిటీ సభ్యులు వాణి, గోదావరి, రాణి, సందీప, సరిత, లక్ష్మి, జగదాంబ, విజయ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌బాబు

బోర్గం (కే) గ్రామంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని బోర్గం(కే) రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును డా.మట్టచరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పవిత్రమాసంలో ముస్లిం సోదరులు పవిత్రమైన మనసుతో ఉపవాస దీక్షతో ప్రార్థనా చేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని, శాంతియుత జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంపురం శ్రీనాథ్, దేశెట్టి ప్రవీణ్, మహేష్, ప్రశాంత్, నవీన్, అనిల్‌గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-కామారెడ్డి

మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మొట్టమొదట మార్చి 8, 1977న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకొన్నట్టు తెలిపారు. మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్దుల శాఖలోని మహిళా సాధికారత కేంద్రం బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కలెక్టరేట్ ఐడిఓసి హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లలో విద్యార్థులకు, జిల్లాస్థాయి డిగ్రీ ప్రథమ స్థాయి సాధించిన విద్యార్థులకు, కలెక్టరేట్ ఆవరణలో పనిచేస్తున్న అన్ని శాఖల మహిళా ఉద్యోగినిలకి, మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వివిధ శాఖలు డిడబ్ల్యూఓ ఆఫీస్, ఐసిపిఎస్, సఖి, అంగన్వాడి సూపర్వైజర్స్ టీచర్స్ హెల్పర్స్ మహిళా ఉద్యోగినిలకు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఆవరణలో పనిచేస్తున్న అన్ని శాఖల మహిళా ఉద్యోగినిలు, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది, ఎన్జీవోస్, ట్రాంజెండర్స్ 400 మంది మహిళలకి పైగా హాజరు కావడం జరిగింది. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రతిభ కనబరుస్తూ, పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఇంటి పనులే కాకుండా బయటి పనులను సైతం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలో ప్రతీ పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిని నియమించడం జరిగిందని, 1100 మంది చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులను నియమించామని తెలిపారు. మహిళా శక్తి పథకం క్రింద కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. పిల్లల భవిష్యత్తుకు హార్డ్ వర్క్ చేయాలని అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జడ్జి నాగరాణి మాట్లాడుతూ, మహిళలు వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం మహిళలను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిని స్రవంతి, ఐసిడిఎస్ సిబ్బంది, సి.డి.పి.ఒ.లు, సోనియా శంకర్ ఫౌండేషన్ నిర్వాహకురాలు సోనియాశంకర్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్..

జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ)తో కలిసి శుక్రవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్‌లు, ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, డిప్యూటీ తహసీల్దార్ అనిల్, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



ఏఎస్పీ చైతన్యరెడ్డిని సన్మానిస్తున్న కలెక్టర్



నృత్యాలతో అలరిస్తున్న చిన్నారులు

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

నవతెలంగాణ-దోమకొండ

గ్రామాలలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బిబిపేట్ మండల కేంద్రంలోని నర్సరీ, ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణం పనులను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ.. గ్రామాలలోని నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని, మొక్కలు 100శాతం సర్వైవల్ చేయాలని, షిఫ్టింగ్ గ్రేడింగ్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణం పనులు, నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ల్యాబ్ సైన్స్ నిర్వహణ పై విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ శ్రీనివాస్, ఎంపీడీవో చంద్రోదయ కుమార్, ఏపీఓ రజిని, తహసిల్దార్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి పాటుపడాలి

- ఎంపిడిఓ బాలకృష్ణ



నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలో శుక్రవారం ఇంటి పన్ను కొరకు అధికారులు స్పెషల్ డ్రైవ్ చేశారు . ఈసందర్భంగా పంచాయతీ సిబ్బంది గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఇంటి పన్ను చెల్లించాలని అవగాహన కల్పిస్తూ పన్నులను వసూలు చేశారు. ఈ డ్రైవ్లో ఎంపిడిఓ బాలకృష్ణ పాల్గొని ప్రజలు పన్నులు చెల్లించడంలో అలసత్వం వహించరాదని, దానిద్వారా గ్రామాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఈనెల 31లోపు పన్ను బకాయిలు చెల్లించి గ్రామాభివృద్ధికి పాటుపడాలని గ్రామస్తులకు కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీను, ప్రశాంత్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో 'గ్రీన్ డే



నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో "గ్రీన్ డే" సెలెబ్రేషన్ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణ మొత్తం గ్రీన్‌గా అలంకరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకుని జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చవాన్ రాజేందర్, కరస్పాండెంట్ నర్సయ్య, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అదనపు గదుల నిర్మాణానికి నగదు వితరణ



రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోర్తాడ్

మండలం ధర్మవరం ఉన్నత పాఠశాలలో అదనంగా నాలుగు గదుల నిర్మాణానికి స్థానికుడైన ముస్కు అనుపు కుమార్‌రెడ్డి 12 లక్షల రూపాయల నగదును వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. నిధులు మంజూరు చేసిన సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం స్థానికుడైన ఎన్నారై అనుఫ్ కుమార్ 12లక్షల రూపాయల నిధులను ఇవ్వడం సంతోషమని అన్నారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం నిధులు మంజూరు చేసిన స్థానికుడికి ఉపాధ్యాయుడు రఘునందన్ చారి అభినందనలు తెలిపారు. వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు ఇచ్చి టెంపుల్ నిర్మాణానికి కృషి చేసిన తనకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో విద్యా వాలంటరీగా పని చేసన్న ఒకరికి పది నెల పదివేల రూపాయల వేతనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాల్కొండ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, భూపతిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలన

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని సీతాయిపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మిస్తున్న నూతన గృహాలను ఎంపిడిఓ బాలకృష్ణ శుక్రవారం పరిశీలించారు. నిర్మాణాలు జరుగుతున్న పలు దశల్లో బిల్లు వస్తాయని ,మొదలు పెట్టిన ఇండ్లను పూర్తి చేసేదిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీని ఆయన పరిశీలించారు. వారివెంట పంచాయతీ కార్యదర్శి కృష్ణకాంత్, గ్రామా పెద్దలు లొక్కిడి రాములు, ఆశన్న, లబ్ధిదారులు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్



నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని గోవిందపల్లి, ఎంపిపిఎస్ పాఠశాలతో పాటు ,గ్రామము లోని అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం తహసీల్దార్ మాలతీ పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె పాఠశాలలోని మధ్యాహ్నభోజన వసతిని పరిశీలించడం తోపాటు స్టాకు వివరాలను, విద్యార్థుల వివరాలను అడిగితెలుసుకున్నారు . సమయ పాలన పాటించాలని, విద్యార్థులకు మెను ప్రకారం భోజనం వడ్డించాలని, కూరగాయలు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు.

మహిళ సంఘాల ద్వారా రుణాలు

- ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే లబ్ధిదారులకు ఆర్థిక స్తోమత లేకుంటే వారి వారి సంఘాల ద్వారా రుణాలు ఇప్పిస్తామని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారంమండలంలోని నాగపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పొందిన లబ్ధిదారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పొందిన లబ్ధిదారులు ముగ్గులు పోసుకోవాలని కోరారు. ఇండ్లు కట్టుకునే వారికి ఆర్థిక స్తోమత లేకుంటే వారి వారి సంఘాల ద్వారా రుణాలు ఇప్పిస్తామన్నారు. ఇందుకు గ్రామ సమైక్య సంఘం కార్యవర్గ సభ్యులను సమావేశానికి పిలిపించి మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రుణాలు ఇచ్చేందుకు వారిని ఒప్పించారు. సమావేశంలో గ్రామ స్థాయి నాయకులకు, గ్రామ సమైక్య కార్యవర్గానికి, అంగన్వాడి టీచర్లకు, ఆశాలకు ఒక్కొక్కరికి 9 ఇండ్లు అప్పగిస్తున్నట్లు తెలిపారు. తొందరగా ఇండ్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు.ఈనెల 10వ తేదీన 15మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకునేందుకు ముందుకు వచ్చినట్లు ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య, ఐకెపి సీసీ నవీన్ కుమార్, గ్రామ సమైక్య సంఘం కార్యవర్గం సభ్యులు, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యార్థులకు ఇన్‌స్పైర్ అవార్డులు



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు ఇన్‌స్పైర్ అవార్డులు దక్కాయని ప్రిన్సిపాల్ స్వప్న శుక్రవారం తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతిఏటా సైన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పతిష్టాత్మంగా అందించే ఇన్‌స్పైర్ 2024-25 అవార్డులు మండలానికి చెందిన కేజీబీవీ పాఠశాలకు రెండు అవార్డులు దక్కాయని ప్రిన్సిపల్ తెలిపారు. ఇందులో భాగంగా ఎనిమిదో తరగతి చెందిన పి. సంజన (ఉమెన్స్ సేఫ్టీ బ్యాగ్) ప్రాజెక్టు మోడల్ క్రియేట్ చేశారని చెప్పారు. 9వ తరగతికి చెందిన ఎం. నందిని (స్మార్ట్ గ్లూకోస్ స్టాండ్) ప్రాజెక్టు మోడల్ చేశారని చెప్పారు. వీరి ఇరువురు ఈ ప్రాజెక్టుకు ఎంపికయ్యారు. ఈ అవార్డులు పెట్టడంపై విద్యార్థులను ఉపాధ్యాయులను స్పెషల్ ఆఫీసర్ అభినందించారు.



ఆర్మూర్ : క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ సిటీలో...



కంఠేశ్వర్‌లో...

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఆర్మూర్ : పట్టణంలోని ఆత్రేయ అకాడమీ పాఠశాల లో అడ్వాన్స్‌గా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల ను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మాధురి, నరేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రోటరీ పాస్ట్ ప్రెసిడెంట్ పుష్పకరావు, ప్రస్తుత కార్యదర్శి రాస ఆనంద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజ,సమాజ సేవకుడు చంద్రా గౌడ్, జిందం నరహరి పాల్గొన్నారు. వివిధ డిపార్ట్మెంట్లలో విధులు నిర్వహిస్తున్న సుమతి, రమ్య, అంజలి, వనజ తదితర మహిళలను శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఆర్మూర్ : పట్టణంలోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం (ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే) పురస్కరించుకుని శుక్రవారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో "(సాధికారతకు ఉత్ప్రేరకంగా ఆర్థిక స్వాతంత్ర్యం) అనే అంశంపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ (వ్యాసరచన పోటీ) నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థినులు స్ఫూర్తిదాయక మైన వ్యాసాలను రాస్తూ, ఆర్థిక స్వాతంత్ర్యం మహిళా సాధికారతకు ఎలా దోహదపడుతుందనే అంశంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "మహిళలు ఆర్థికంగా స్వాతంత్రం కావడం వారి వ్యక్తిగత ప్రగతికి మాత్రమే కాకుండా, సమాజ పురోగతికి కూడా ఎంతో అవసరం అన్నారు. ఈ పోటీ ద్వారా విద్యార్థులు ఆర్థిక స్వావలంబన ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారు అని తెలిపారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, విద్యలో సమాన హక్కులు, ఆర్థిక స్వతంత్రం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించడమైనది. కళాశాల యాజమాన్యం భవిష్యత్తులో మరిన్ని మహిళా సాధికారతకు సంబంధించిన కార్యక్రమాల ను నిర్వహించేందుకు కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

గిరిరాజ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నిజామాబాద్ సిటీ : గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల నిజామాబాద్ఖుఎ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్. విభాగాల ఆధ్వర్యంలో మహిళలు బాలికల ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బండారు ఉషా నవీన్ బృందావన్ హాస్పిటల్ అతిథిగా హాజరై మహిళా సిబ్బందిక, విద్యార్థులతో ముఖాముఖిగా సంభాషించి తన పవర్ పాయింట్ ప్రదర్శనతో మహిళల ఆరోగ్యం వారికి సాధారణంగా ఎదురయ్యే అనారోగ్యాల గురించి అలాగే నివారణల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. రంగరత్నం ఎన్ఎస్ఎస్ విభాగాల అధికారులు డా. వెంకటరమణ, జి.నాగజ్యోతి టి. నరేష్. ఎమ్. దస్తప్ప, జి.సుధాకర్ రావు ఎస్. రజత మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు మహిళా అధ్యాపక సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కంఠేశ్వర్ : జేసీఐ ఇందూరు, జేఏసీ క్లబ్‌ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం నిజామాబాదు నగరంలోని వినాయకనగర్ లక్ష్మీనర్సింహ నగర్ కాలనీలో నిర్వహించారు. మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. జేసీఐ అధ్యక్షురాలు పి. గౌతమి మాట్లాడుతూ.. మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జైపాల్ కాలే, అలుమ్ని క్లబ్ కోఆర్డినేటర్ లావణ్య, జోన్ అధికారి నయన్,పూర్వ అధ్యక్షులు యాదేశ్ గౌడ్, జెసిఐ సభ్యులు సుకన్య, లీల, రమాదేవి, రమ్య వీణ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

- ఎఐఎస్ఎఫ్ డిమాండ్
- క్విడ్ ప్రో కో స్కాం జరిగినట్లు అనుమానం
- రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-డిచ్‌పల్లి

గతనెల 24 న వెలువడ్డ అతిథి అధ్యాపకుల ప్రకటన లోపభూయిష్టంగా ఉందని, ఈ ప్రకటనను చూస్తే క్విడ్ ప్రో కో స్కాం జరిగినట్లుగా అనుమానాలకు తావు ఇస్తోందని, యూనివర్సిటీలో రహస్యంగా విడుదల చేసిన అతిథి అధ్యాపకుల ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘురాం, అంజలి ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు, ఇంగ్లీష్, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ మరియు సోషల్ వర్క్ విభాగాలకు కలిపి మొత్తంగా 5 ఖాళీలకు గాను నోటిఫికేషన్ ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ పేరు మీదుగా విడుదల చేశారన్నారు. అందులోని వివరాలు సరిగ్గా లేకపోవడం, అంటే నోటిఫికేషన్ ఎప్పుడు ఇసున్నారు ఎక్కడ విడుదల చేస్తున్నారు ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి విద్యార్హతలు ఎం ఉండాలి, దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ, ఎవరికి దరఖాస్తు చేసుకోవాలి, ఎప్పుడు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు లాంటి అనేక రకాల సమాచారం లేకపోవడంతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు చేయకపోవడం ఎన్నో అనుమానాలకు తావు ఇస్తుందని వివరించారు. గోప్యంగా ఉంచడంతో యూనివర్సిటీ అధికారుల సంబంధిత వ్యక్తులు ఎవరైతే ఉంటారో వారికి మాత్రమే తెలిసే విధంగా ఈ నిరుద్యోగుల భర్తీ ప్రకటనను విడుదల చేసినట్లు ఉందని ఆరోపించారు. ఇప్పటికే కొన్ని విభాగాల వాక్ ఇన్ ఇంటర్వ్యూ లు పూర్తి కావడం గమనార్హమని అన్నారు. గోప్యంగా విడుదల చేసిన నిరుద్యోగ ప్రకటనను రద్దుచేసి మరోసారి అన్ని వివరాలతో కూడిన కొత్త ఉద్యోగ భర్తీ ప్రకటనను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యా మండలి లో సంబంధిత అధికారులపై ఫిర్యాదు చేయడంతో పాటు రాష్ట్ర గవర్నర్ దృష్టికి కూడా తీసుకువెళ్తామని, విద్యార్థి సంఘాలతో కలిసి ఉద్యమాలు పెద్ద ఎత్తున చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ కో కన్వీనర్ సంజయ్, నాయకులు అజయ్, గౌతమ్, విజయ్ ,దినేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రకృతి క్షేత్రం సందర్శన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోట గల్లి విద్యార్థుల ప్రకృతి క్షేత్రం సందర్శన ఈరోజు స్థానిక జైతాపూర్ ఎడువల్లి మండలంలోని పాపారావు వ్యవసాయ క్షేత్రాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోట గల్లి విద్యార్థులు సందర్శించారు. ఇందులో పాపారావు విద్యార్థులకు తాను పండిస్తున్న పంట పొలాలను చూపిస్తూ అతి తక్కువ స్థలంలో ఎక్కువ రకాల పండ్ల మొక్కలు కూరగాయల మొక్కలు, ఇతర రకాల మెడిసినల్ ప్లాంట్స్ పెంచుతున్న విధానాన్ని చూపించారు.ు ఆర్గానికంగా పండిస్తున్న బియ్యం, పప్పులు, కూరగాయలు, దుంప కూరలు మొదలగు వాటిని చూపిస్తూ విద్యార్థులకు వివరించారు.కీటకాలను కంట్రోల్ కోసం లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయడం, జీవ ఎరువులను స్వయంగా తయారు చేసి వాటిని నీటి కాలువల్లో కలిపి తద్వారా పంట పొలాలకు అందించేటువంటి టెక్నాలజీని కూడా ఆయన వివరించారు. ప్రభుత్వాలు ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించి సబ్సిడీలు ఇవ్వాలని, పాఠ్యాంశాలు ప్రకృతి వ్యవసాయంపైన పాఠ్యాంశాలను ఉంచవలెనని విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులు స్థానిక సారంగాపూర్‌లో ఉన్న విజయ డైరీని సందర్శించి అక్కడ పాల ఉత్పత్తి విధానాన్ని ప్యాకింగ్ వరకు చూపించారు. సందర్శనలో పాఠశాల నుంచి మొత్తం 198 విద్యార్థులు, బి మల్లేశం హెడ్మాస్టర్ ,ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కే. గంగా కిషన్ ,మాధవి ,రాములు, శ్రీహరి, రజని ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ విద్యాలయం తరలించొద్దు

- బీజేపీ నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జవహర్ నవోదయ విద్యాలయం తరలించొద్దని బీజేపీ నాయకులు కోరారు. మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కన్నెపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సతీష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని కలిగొట్ గ్రామంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భూపతి రెడ్డి నిజామాబాద్ రూరల్ కు వచ్చిన విద్యాలయాన్ని బోధన్ కు తరలిస్తే ఎలా ఊరుకుంటున్నారని ఆయన అన్నారు. నిజంగా రూరల్ పై ప్రేమ ఉంటే అన్ని వసతులు భూమి కలిగి ఉన్న కలిగొట్ గ్రామంలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో నిజామాబాద్ రూరల్ కు రావలసిన త్రిబుల్ ఐటీ అప్పటి కాంగ్రెస్ నాయకుల అసమర్థతతో బాసరకు తరలిందని, ఇప్పుడు రావలసిన విద్యాలయాన్ని వేరే ప్రాంతానికి తరలిస్తే ఎమ్మెల్యే ఇంటిని క్యాంప్ ఆఫీసును ముట్టడి చేస్తామని హెచ్చరించారు. జక్రాన్‌పల్లి ఎయిర్పోర్ట్ గురించి ముఖ్యమంత్రితో మాట్లాడి తొందరగా నిర్మాణం చేపట్టే దిశగా ప్రయత్నం చేయాలని అన్నారు. లోకల్ కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే తో మాట్లాడి జవహర్ నవోదయ విద్యాలయాన్ని కలిగోట్ గ్రామంలో ఏర్పాటు చేయించే విధంగా, మండలాభివృద్ధికి నిధులు తెచ్చే విధంగా గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా జక్రంపల్లి మండలానికి సాగునీరు అందించే దిశగా ప్రయత్నం చేయాలని వారన్నారు. సమావేశంలో కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పు రాజేందర్ ముదిరాజ్ . బీజేవైఎం ఉపాధ్యక్షులు రత్న గారి వంశీ గౌడ్. బీజేవైఎం మండల అధ్యక్షులు బొజ్జ సంజవ్ గౌడ్. బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆంగ్ల నూతన సంవత్సరం లోనికి అడుగుపెట్టిన సందర్భంలో ఈ రోజు నిజామాబాద్ జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్, టీఎన్జీవొ స్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం నిజామాబాద్ జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు నేరేళ్ల శ్రీను, సర్దార్ బిరేందర్ సింగ్ ,జిల్లా కోశాధికారి జి.చైతన్య కృష్ణ , నాలుగో తరగతి ఉద్యోగ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

స్వీపర్లు, స్కావెంజర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వం పాఠశాలల స్వీపర్లు, స్కావెంజర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు స్వీపర్లు, స్కావెంజర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు, ఉపాధ్యాయులను ఆరోగ్యంగా ఉంచుటం కోసం స్వీపర్లను, స్కావెంజర్లను నియమించడం జరిగిందని అన్నారు. వారికి ఇచ్చే వేతనాలను మదర్స్ కమిటీల ద్వారా ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా వేతనాలు నిర్ణయించి చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పాఠశాలల్లో ఆ పద్ధతుల్లో వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. ప్రైవేటు సంస్థల్లో పని చేసే కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్ ,ఈఎస్ఐ ,ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేస్తున్నా ఈ రోజుల్లో ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. కావున స్వీపర్లు స్కావెంజర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్ ,ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, యూనిఫామ్ ఇవ్వాలని, వేతనాలను నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ టీ. చక్రపాణి, నాయకులు బాలరాజ్ ,లక్ష్మి, స్వరూప, గంగామణి, వివిధ మండలాల కార్మికులు పాల్గొన్నారు.

పసుపు పరిశ్రమతో మహిళలకు ఉపాధి అవకాశాలు

- జయం కేపిఎం రైతు ఉత్పత్తిదారుల సంఘం
- డీఆర్‌డిఓ కు పసుపు పౌడర్ అందజేత



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సమీకృత కలెక్టర్ ఆఫీస్ పరిధిలోని డీఆర్‌డీఓ కార్యాల యంలో సాయగౌడ్‌ను జక్రాన్‌పల్లి మండలంలోని మనోహ రాబాద్ గ్రామానికి చెందిన జయం కేపిఎం రైతు ఉత్పత్తిదా రుల సంఘానికి చెందిన డైరెక్టర్లు పాటుకూరి తిరుపతిరెడ్డి, పుప్పాల నగేష్ పసుపు పరిశ్రమలో పండించిన విలువ ఆధారిత వస్తువులను పరిచయం చేస్తూ పసుపు పౌడర్ ను అందజేశారు. జిల్లాలో ఉన్న ఐకెపి ద్వారా మహిళా సంఘాలకు కూడా ఈ పసుపు పరిశ్రమ ద్వారా ఉపాధి కల్పనతోపాటు పసుపు విలువ ఆధారిత వస్తువులైన పౌడర్, పసుపు ఆకులతో తీసిన ఆయిల్, ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ పసుపు కొమ్ములు ఇతరత్రా పరిశ్రమలో తయారు చేసిన వస్తువుల ద్వారా మహిళా సంఘాలకు కూడా ఉపాధి కలగడంతో పాటు మార్కెటింగ్ అవకాశాలు కూడా ఉంటాయని తెలిపారు. కాబట్టి వాటిని నిజామాబాద్ జిల్లాలో ఉన్న మహిళా సంఘాల అందరికీ ఈ పరిశ్రమను పరిచయం చేయించి మున్ముందు మహిళా సంఘాలకు కూడా ఉపాధి కల్పనతో పాటు వారి ద్వారా కూడా మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకుని మహిళా సంఘాలు లాభాలు పొందవచ్చని డిఆర్డిఓకు వివరించారు. స్పందించిన డిఆర్డిఓ త్వరలో మహిళలను ఈ పరిశ్రమ సందర్శనకు తీసుకొస్తానని, వారికి కూడా ఈ పరిశ్రమ ద్వారా ఉపాధి కలిగేటట్లు ఆలోచన చేస్తామని ఈ సందర్భంగా డైరెక్టర్లకు తెలిపారు.

నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ వైద్య పరీక్షలు

నవతెలంగాణ-భిక్కనూర్



మండలంలోని కాచాపూర్, అంతంపల్లి, అయా గ్రామాలలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాల ఆధ్వర్యంలో నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ (ఎన్సిడి) వైద్య పరీక్షలను మెడికల్ అధికారి దివ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. 30 సంవత్సరాలు పైబడిన వారందరికి బిపి, షుగర్, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వ్యాధులను గుర్తించడానికి 40 రోజుల్లో 100శాతం వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి పూజ, హెచ్ఈఓ వెంకటరమణ, స్టాఫ్నర్స్, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

దోస్పల్లిలో రెండోరోజు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-జుక్కల్



మండలంలోని దోస్పల్లి గ్రామంలో నరేంద్ర మహారాజ్ ఆశీర్వాదంతో జుక్కల్ ఆర్ఎంపి వైద్యుడు సుధాకర్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు, బిపి, షుగర్, గుండెకు సంబంధించిన సమస్యలు, రక్తహీనత, పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనం, తాగునీరు, నీడ కోసం టెంట్ వేశారు. ఉచిత వైద్య శిబిరంలో పేద ప్రజలు మారుమూల గ్రామాల వారు భారీగా తరలిరావడంతో వైద్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు సుధాకర్, ఆర్ఎంపీ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కష్టాలను లెక్కచేయని మేఘన

- భర్త వేధింపులతో ఒంటరి జీవితం
- తాపీమేస్త్రీగా మారి.. కుటుంబ పోషణ

నవతెలంగాణ-బోధన్

అందరి ఆడపిల్లలాగే ఆమె కూడా.. ఎన్నో అందమైన కలలతో సంసార జీవితంలో అడుగుపెట్టింది. కానీ కొన్నేండ్లకే ఆమె ఆశలు ఆడియాసలయ్యాయి. భర్త వేధింపులు, సంసారంలో కలహాల కారణంగా తన ఆరేండ్ల పాపతో ఒంటరిగా జీవించవలసిన పరిస్థితి ఏర్పడింది. పాప పోషణ కోసం, తాను బతకడానికి మగవారిలా తాపీ చేతిలో పట్టి మేస్త్రీగా మారింది. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం.

నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మేఘనది సాలూర మండల కేంద్రం. మేఘనకు మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. ఆ సంసార జీవితం సుఖంగా సాగకపోవడంతో తల్లిగారిల్లు



కూతురితో మేఘన

అయిన సాలూరకు తిరిగి వచ్చింది. అయినా ఆమె తల్లిదండ్రులపై ఆధారపడలేదు. గత ఏడు సంవత్సరాలుగా ఒంటరిజీవితం అనుభవిస్తూ తన ఒక్కగానొక్క పాపను పోషించుకుంటూ జీవిస్తోంది.

మగవారికి ధీటుగా మేస్త్రీ పనికి వెళ్తూ అందులోని మెళకువలు నేర్చుకుంది. దాంతో ఆమె చిన్న చిన్న పనులు కాకుండా మొదటి అంతస్తుల వరకు కూడా ఆమె ఇటుకలు పేర్చడం, ప్లాస్టరింగ్ చేయడం లాంటి పనులు చేస్తుంది. దాంతో ఆమె పనితనం మెచ్చిన మేస్త్రీలు తమవెంట తీసుకెళ్తూ పని కల్పిస్తున్నారు. ఈ క్రమంలో దుమ్ము, ధూళితో శ్వాసకోశ సంబంధ ఇబ్బందులకు గురైన ఆమె.. పాపను చూసుకుంటూ ఇంటి వద్ద ఉన్నట్లు తెలిపింది. పనిలేనప్పుడు పస్తులుండే పరిస్థితి ఆమెది. తనకు ఒంటరి మహిళ పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని మేఘన అధికారులను వేడుకుంటుంది. ఏదేమైనా మగవారికి ధీటుగా సమస్యలను లెక్క చేయకుండా మేస్త్రీ పని చేస్తున్న మేఘన నేటి మహిళలకు ఆదర్శవంతురాలు అనడంలో సందేహం లేదు.

చెరువుల భూములను కబ్జా చేసిన రైతులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఎడపల్లి

గొలుసు కట్టు చెరువుల భూములను కబ్జా చేసిన రైతులపై చర్యలు తీసుకోవాలని మండలంలోని మంగల్పాడ్ గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు ఎడపల్లి తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ ధన్వాల్కు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ శివారులో గొలుసు కట్టు చెరువులు గతంలో ఉండగా.. గ్రామానికి చెందిన రైతులు కబ్జాలకు పాల్పడి పట్టాలు చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాయకుంట చెరువు సుమారు విస్తీర్ణం 70 ఎకరాలు ఉండగా అందులో భూస్వాములు ఒక్కొక్కరు 10 ఎకరాలకు పైగా అక్రమంగా కబ్జాలు చేసుకొని పట్టాలు చేసుకున్నట్లు వారు వివరించారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అలాగే కొత్తగుంట చెరువు ఆయకట్టు కింద 40 ఎకరాలు చెరువు భూములుండగా గ్రామానికి చెందిన కొంతమంది రైతులు అక్రమంగా పట్టాలు చేసుకుని కబ్జాలో ఉన్నట్లు గంగపుత్ర సంఘం సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. పై రెండు చెరువులు కలిపితే సుమారు ఒక వంద పది ఎకరాల సాగు భూములు చెరువు గొలుసు కట్టు కిందికి వస్తాయని వారు గుర్తు చేశారు. అక్రమంగా కబ్జాలు చేసుకున్న రైతులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో బట్టు బాబయ్య, రాంబోడ్ పోశెట్టి, రాంబోడ్ గంగారాం, మచ్చ రాములు, పల్లె పోశెట్టి, సాయిబాబా, బక్కోళ్ల సాయిలు, మచ్చ రవి, తక్కెల సాయిలు, రాంబోర్డ్ జనార్దన్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో చదివితే విజయాలు సాధించవచ్చు

- ప్రధానోపాధ్యాయులు నామేవార్ కత్తలయ్య



విద్యార్థులతో ఉపాధ్యాయులు

నవతెలంగాణ-జుక్కల్

విద్యార్థులు అంకితభావంతో చదువుకుంటే విజయాలు సాధించవచ్చునని హంగర్గ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామేవార్ కత్తలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని హంగర్గ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటున్న హైస్కూల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీలో అతిథిగా ఎంఈఓ తిరుపతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కత్తలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నేడు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నాయని, మంచి పరిజ్ఞానం ఉన్న ఉపాధ్యాయులు బోధించడం వలన జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తున్నారని తెలిపారు. అందుకే ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలు మేలు అని కొనియాడారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఉపాధ్యాయులు తబిత, పండరి, సాయిలు, నరేందర్రెడ్డి, హనుమాన్లు, అంజయ్య, శ్రీనివాస్, నవనాథ్, తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారి బృందంచే పాఠశాల అకాడమిక్ పరిశీలన

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల సంగం గ్రామ పాఠశాలను ఎంఈఓ నాగయ్య ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్లు వెంకన్న, సందీప్, హనుమండ్లు, సిఆర్పి విజయ్ బృందం అకాడమిక్ పరిశీలన చేశారు. పాఠశాలలో అన్ని తరగతులలో తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానములో ఉపాధ్యాయుల బోధన పరిశీలించారు. పాఠ్యప్రణాళిక, సూక్ష్మ బోధన ఏవిధంగా జరుగుతుందో, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తరగతి గదిలో విద్యార్థినీ విద్యార్థుల ప్రతిస్పందనలు, అన్ని సబ్జెక్టులలో విద్యార్థిని విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. వర్క్ బుక్కులో విద్యార్థిని విద్యార్థులతో ఏ విధంగా పనిచేస్తున్నారో పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థుల నోటు పుస్తకాలు పరిశీలించారు. పాఠశాల గ్రంథాలయ పరిశీలన, పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్, ఉపాధ్యాయుల, విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశముల రిజిస్టర్ మధ్యాహ్న భోజనం రిజిస్టర్, విద్యార్థుల గ్రేడింగ్ రిజిస్టర్లు సెంట్రల్ మార్క్స్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్ విద్యార్థుల ఆరోగ్యపరమైన రిజిస్టర్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ రిజిస్టర్, పాఠ్యపుస్తకాలు పంపిణీ రిజిస్టర్, క్యాష్ బుక్, పాఠశాల యాజమాన్య కమిటీ తీర్మానాల మొదలైన 28 రకాల రిజిస్టర్లను పరిశీలించి ఎంఈఓ నాగయ్య సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ సంధ్య, వెంకటలక్ష్మి, వసుంధర, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి చేరుకున్న లింగాయత్ శివ భక్తులు

నవతెలంగాణ-తాడ్వాయి

బిచ్కుంద శివాలయం నుంచి లింగాయత్ శివ భక్తులు 400 మంది పాదయాత్రతో మండల కేంద్రమైన తాడ్వాయికి శుక్రవారం చేరుకున్నారు. చిట్యాల గ్రామ సమీప శివాలయంలో బిక్ష చేశారని ఈనెల 12 తేదీ వరకు భువనగిరి జిల్లాలోని కొలనుపాక శివాలయంలో పాదయాత్రగా వెళ్లి మొక్కులు తీర్చుకోనున్నట్లు తెలిపారు. కంది విట్టల్తో పాటు స్థానిక శివ భక్తులు వచ్చిన స్వాములకు అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం బోధన్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మహమ్మద్ షకీల్ అమీర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని మంగళ్పహాడ్, కుర్నాపల్లి, జానకంపేట్, ఆయా గ్రామాలలో పార్టీ యువకులు జన్మదిన వేడుక సందర్భంగా స్వీట్ పంపిణీ చేసి ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలో మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు దేరడి శ్రీరామ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుర్నాపల్లి తాజా మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్, మంగళ్పహాడ్, పోచారం గ్రామాల ఎంపీటీసీలు వనజ నాగరాజు, బద్దోళ్ల పద్మ ముత్తన్న, ఎడపల్లి ఎంపీటీసీ నాయుడు పోతన స్రవంతి, మనిషారెడ్డి, షేక్ జావిద్ బాబా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : బోధన్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకిల్ అమీర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేషు వారి భూమారెడ్డి మాట్లాడుతూ జనం మెచ్చిన నేత షకీల్ అని, నియోజకవర్గం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అమోఘమని ఆయన కొనియాడారు. రెంజల్ మండల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



రెంజల్: కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, కాశం సాయిలు, గోపాల్ రెడ్డి, తెలంగాణ శంకర్, నీలా సింగిల్ విండో చైర్మన్ ఇమామ్ బేగ్, తిరుపతి రాము, ముఖిద్, ఫెరోజ్ ఉద్దీన్, సంజీవ్, తిరుపతి బుజ్జి, అఫ్రోజ్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో పాలకవర్గం పదవీ కాలం ఆరు మాసాలు పెంపు

- ఉత్తర్వులు జారీ.. హర్షం వ్యక్తం చేసిన పాలకవర్గం

నవతెలంగాణ-మద్నూర్



మద్నూర్ సింగిల్ విండో పాలకవర్గం పదవీ కాలాన్ని ఆరు మాసాల పాటు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాలకవర్గం పదవీకాలం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినందుకు శుక్రవారం మద్నూర్ సింగిల్ విండో కార్యాలయంలో విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విండో చైర్మన్ మాట్లాడుతూ మరో ఆరు మాసాల పాటు వ్యవసాయ రైతులకు పాలకవర్గం సేవలందించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విండో కార్యదర్శి బాబు పటేల్, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

ఎంవీఐ నాగలక్ష్మికి సన్మానం

నవతెలంగాణ-కామారెడ్డి

మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంవిఐ నాగలక్ష్మిని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించినట్లు సహ చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ సలీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లాలోని డిటిఓ రవాణా శాఖ కార్యాలయంలో ఎంవిఐగా పనిచేస్తున్న నాగలక్ష్మిని శాలువాతో సత్కరించి, మెమొంటోను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంవిఐ నాగలక్ష్మి మాట్లాడుతూ.. సహ చట్టం 2005 అనేది ప్రజలకు ఒక వజ్రాయుధం లాంటిదన్నారు. ఈ చట్టం రవాణా శాఖ కార్యాలయంలో 100 శాతం అమలులో ఉందని తెలిపారు. ఈ చట్టం అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేస్తున్నందుకు గాను రాష్ట్ర డైరెక్టర్ సలీంకి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాది టి.నరసింహచారి, అసిస్టెంట్ యంవిఐలు మహ్మద్ అలీ, కృష్ణ, కార్యాలయ సూపరింటెండెంట్ చారి తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న పలువురు

వికలాంగులకు ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరి

నవతెలంగాణ-నిజాంసాగర్

వికలాంగ విద్యార్థులకు క్రమం తప్పకుండా వ్యాయామం నిర్వహించాలని ఫిజియోథెరపీ డాక్టర్ అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మహ్మద్నగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యానభ్యసిస్తూ వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరఫీ చికిత్సలు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగ విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఇంటి వద్దనే చిన్నచిన్న వ్యాయామ ఆసనాలను చేయించినట్లయితే వారి అవయవ లోపం క్రమేపి తగ్గుదల ఉంటుందని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల విద్యశాఖాధికారి అమర్సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్రాజ్, ఐఈఆర్టి గైని చిన్న సాయిలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలకవర్గ సభ్యుల ఎన్నిక

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండల కేంద్రంలోని మహిళా మండల సమైక్య జనరల్ బాడీ మీటింగ్ అధ్యక్షురాలి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులను, పదాధికారులను ఎన్నుకున్నట్లు ఏపీఎం రామ్ నారాయణగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధ్యక్షురాలిగా జి.అనిత బుర్గులూ, కార్యదర్శిగా జి.సావిత్రి నర్సింగ్రావుపల్లి, కోశాధికారిగా యస్.కృష్ణవేణి ఆరేడ్ను ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జగదీష్, సీసీలు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెక్కు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన గజ్జల లింగం గతంలో పొలం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్తో మరణించగా, విద్యుత్ శాఖ ఎక్స్గ్రేషియా కింద రూ.5లక్షల విలువ గల చెక్కును శుక్రవారం విద్యుత్ అధికారులతో కలిసి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని మోహన్ రెడ్డికి గతంలో తెలియచేయగా.. వరంగల్ వెళ్లి విద్యుత్ అధికారులతో మాట్లాడి చెక్కు రావడానికి కృషి చేశారని, వారికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లూరి రగోతంరెడ్డి, రెడ్డి నాయక్, బంటి ప్రవీణ్, దుంపల బాలరాజు, పెండ్యాల నర్సారెడ్డి, గజ్జల చిన్న రాజు, తోట లింగం, గజ్జల రాజు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందించాలి

నవతెలంగాణ-నిజాంసాగర్

పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ అన్నారు. ఆయన నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్రావుపల్లి గ్రామంలోని ప్రైమరీ స్కూల్ను, గ్రామపంచాయతీని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీ కేంద్రంలో మొక్కలను నాటించి గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలని ఆయన పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. మొక్కలు ఎండిపోకుండా నిరంతరం వాటికి నీటిని అందించాలని ఆయన తెలియజేశారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళా సిబ్బందికి ఆయన శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మూడో రోజు ముగిసిన పరీక్షలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీషు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 104 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 102 మంది విద్యార్థులు హాజరై, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం ఇంచార్జ్ రమేష్ తెలిపారు.

తాడ్వాయి : మండలంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్షలో 153 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఒకరు హాజరు కాలేదని 152 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ బి.సురేఖ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించామని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

చక్కెర కర్మాగారాన్ని పునఃప్రారంభించండి

- బీజేపీ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-ఎడపల్లి

నిజాంషుగర్ ఫ్యాక్టరీ కర్మాగారాన్ని పున్ణప్రారంభించి పూర్వ వైభవం తెస్తామని మాట ఇచ్చి తప్పిన బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపం వద్ద బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గెంటె శ్రీనివాస్ యాదవ్, బూత్ అధ్యక్షులు కంజరి ప్రదీప్, పుట్టి సంతోష్, బండ అభిలాష్, గంగాధర్, శ్రీనివాస్, రాకేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలో శుక్రవారం పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కులు పంపిణీ చేసినట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారా గౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్రావు ఆదేశానుసారం లింగంపేట్ పట్టణానికి చెందిన పలువురికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, యూత్ మండలాధ్యక్షులు రాజు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి గుడికి విరాళం అందజేత

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని వాడి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయానికి పోచారం గ్రామస్తులు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో విరాళం అందజేశారు. 10,516 విరాళం అందజేశారు. కార్యక్రమంలో పోచారం ముదిరాజ్ సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బోధన్

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిఐటియు, గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో బోధన్ ఎంపిడిఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ భద్రప్పకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సాగర్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.21000 అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అధికారుల వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, పోశెట్టి, గణేష్, రాములు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్లో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్లో చలివేంద్రాన్ని బస్టాండ్ కంట్రోలర్ ఉమాపతి శుక్రవారం ప్రారంభించారు. వేసవికాలం ప్రారంభం కావడంతో ఆర్టీసీ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బస్టాండ్ చలివేంద్రాన్ని ప్రారంభించామని గాంధారి బస్టాండ్ కంట్రోలర్ ఉమాపతి తెలిపారు.

బోధన్ నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధం

- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రులు ఫ్యాక్టరీని సందర్శించి కార్మికులతో, రైతులతో చర్చలు జరిపి ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని హామీనిచ్చారు. దీనిలో భాగంగా రెండు నెలల క్రితం వ్యవసాయ శాస్త్రవేత్తలను పిలిపించి చెరుకు పంటపై రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కానీ మద్దతు ధర విషయంలో రైతులు చెరుకు పంట పండించడానికి ప్రస్తుతం ఉన్న మద్దతు ధర రూ.3600కు పండించడానికి రైతులు సిద్ధంగా లేరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచినట్టయితే రైతులు చెరుకు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని వివరించారు. మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాబట్టి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశం ఉంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి మద్దతు ధర పెంచే విషయంలో తన వంతు పాత్ర పోషించాలని తెలిపారు. సమావేశంలో ఎడపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బంజ కామప్ప, కిసాన్ కేత్ మండలాధ్యక్షుడు శివరాం ప్రసాద్, తూట్కూర్ రవీందర్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు రాజ్కుమార్, ప్రతాప్రెడ్డి, నవీన్, కంచర్ శీను, జుక్కల్ నాగేష్, మచ్కూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆడ పిల్లలను చదవనిద్దాం

- తహసిల్దార్ ఎండి ముజీబ్

నవతెలంగాణ-మద్నూర్

మహిళల సాధికారతకు విద్య మూలస్తంభమని, చదువుతోనే బాలికల ఉన్నతికి మార్గం సాధ్యమవుతుందని, ఆడపిల్లల శ్రేయస్సు, వారి విద్య పట్ల ప్రాముఖ్యత ప్రతీ తల్లి తండ్రి తెలుసుకుని ఆడ పిల్లలను చదవనిద్దామని తహసీల్దార్ ఎమ్డీ ముజీబ్ తెలిపారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ కస్తూరి కావేరిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. నేడు చాలా రంగాలలో మహిళల ప్రాధాన్యత పెరిగిందని, పురుషుల కంటే మహిళలు ఏం తక్కువ కాదు అని తెలిపారు. ఆడపిల్లలను చిన్నతనం నుంచి చదివించి ఉన్నత అవకాశాలను దక్కించుకునేలా తల్లితండ్రులు ఆడపిల్లలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. మండల మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న మరమ్మతు పనులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని దేమీకలాన్ గ్రామంలో పైపులైన్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి అనిల్ శుక్రవారం తెలిపారు. 50 మీటర్ల తాగునీటి పైప్లైన్ చెడిపోయిందని దానిపై సీసీ రోడ్డు వేసి ఉండడంతో రెండు రోజుల నుంచి డ్రిల్లింగ్ సహాయంతో పైపులను వెలికి తీస్తూ మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. తాగునీటి సమస్యలు రావొద్దనే ఉద్దేశంతో పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు రుణాలు

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డ్వాక్రా మహిళలకు శుక్రవారం రుణాలు పంపిణీ చేశారు. బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రుణాలు సద్వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మల్లికార్జున్ శెట్టి, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలించిన

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఒంటర్పల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం లింగంపేట్ ఎంపిడిఓ నరేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీల పేర్లు మాస్టర్లో విధిగా నమోదు చేయాలని సూచించారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలకు తాగేనీరు ఏర్పాటు చేసి వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఎంపిడిఓ నరేష్ చెప్పారు. ఒంటరిపల్లి జిపి పరిధిలో భాగంగా ఫామ్పాండ్ పని జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎంపీఓ మలహరి, కార్యదర్శులు కూలీలు ఉన్నారు.

సాటాపూర్ రామాలయానికి విరాళాల అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ రామాలయ ఆలయ నిర్మాణానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ 25వేల రూపాయల చెక్కును అందజేసినట్టు ఆలయ కమిటీ చైర్మన్ లచ్చేవార్ నితీష్ తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని తన పార్టీ కార్యాలయంలో ఈ చెక్కును అందజేశారని ఆయన పేర్కొన్నారు. అలాగే సదానంద్ రైస్మిల్ యజమాని అశోక్ సెట్ 21000, పెంటయ్య సేట్ 11000 నగదును అందజేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కంఠం గంగారాం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, కురుమే సాయిలు, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధిలో రాజంపేట్ మండల సమాఖ్యకు అవార్డు

నవతెలంగాణ-రాజంపేట్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో రాజంపేట్ మండల సమాఖ్యకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా స్థాయి ద్వితీయ అవార్డులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ చేతులమీదుగా ఏపీఎం సాయిలు, మహిళా అధ్యక్షురాలు సుతారి లక్ష్మికి అందజేశారు.

జిపి కార్మికుల హామీలను అమలు చేయాలి

ఎంపీఓకు వినతి

నవతెలంగాణ- నవీపేట్



గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీఓ రామకష్ణకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు బ్యాంకు ఖాతాలోనే వేతనాలు నేరుగా జమ చేయాలని సౌకర్యాన్ని కల్పించాలని ఎండ తీవ్రత పెరుగుతున్న దష్ట్యా ఒంటిపూట పనులను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు, బద్దం పోశెట్టి, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణం నుండి. మోర్తాడ్ మండలం ధర్మోరా వెళు ్తండగా మార్గమధ్యలో కాసేపు ఆగారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సాయిబాబా గౌడ్, చిట్టి రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జన ఔషధి కేంద్రాలతో పేదలకు ఎంతో మేలు

- జన ఔషధి కేంద్రాల గురించి ప్రచారం చేయండి
- డాక్టర్లను కోరిన ఎంపీ అర్వింద్



జనఔషధి కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు అతి తక్కువ ధరలకు మందులు అందుతున్నాయని , దీని ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. 7వ జన ఔషధీ దివస్ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలో గల జన ఔషధీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు అతి తక్కువ ధరల్లో మందులు అందిస్తున్న ప్రధాని మోడీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతరం ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ జన ఔషధీ కేంద్రాల ద్వారా అతి తక్కువ ధరలో లభిస్తున్న మందుల గురించి డాక్టర్లందరూ విరివిగా ప్రచారం చేయాలని కోరారు. నిజామాబాద్ నగరంలో నాలుగు జన ఔషధి కేంద్రాలు నడుపుతున్న నిర్వాహకుడు రితేష్ ని అభినందించారు. జిల్లాలో మరిన్ని జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగిన సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇప్పకాయల కిషోర్ , నిచ్చెంగ్ కష్ణ, బస్సాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంకాపూర్‌లో ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు స్థలపరిశీలన



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ కోసం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. హరితహారం నర్సరీ వద్ద అనుకూలమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆస్పత్రి ఏర్పాటయితే అంకాపూర్ గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

6 గ్యారంటీలను అమలు చేయాలి...

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన వాగ్దానాలను, 6 గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను ఇకనైనా అమలు చేయాలని అన్నారు. ఇటీవల బిజెపి పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థులు గెలుపొందడం ధర్మ విజయమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జెండా ఎగరేసే వరకు విజయ యాత్ర కొనసాగుతూనే ఉంటుందన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం..

మండలంలోని అంకాపూర్ గ్రామంలో శుక్రవారం వీడీసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ..ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలు నిండు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి తపస్వి స్వచ్ఛంద సంస్థలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశన్న గారి రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నియోజకవర్గం అభివద్ధికి ఎంతో కషి చేశానని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్, మెట్టు సంతోష్, గంగా మోహన్ చక్రు, మీరా శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్ల డ్రైవ్

- ఏడు దుకాణాల సీజ్
- రైస్ మిల్లును సందర్శించిన మున్సిపల్ కమిషనర్



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఖానాపూర్ ప్రాంతంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆస్తిపన్ను వసూలు డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా నగరంలోని వినాయక్ నగర్‌లోని శ్రీ బసప్ప దుకాణాలు ఏడు దుకాణాలను మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. అనంతరం అక్కడి నుంచి ఖానాపూర్ ప్రాంతంలో భారీగా పన్ను పెండింగ్ ఉన్న రైస్ మిల్లులను సందర్శించారు. సందర్శన సమయంలో కమిషనర్ సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్‌కు అన్ని రైస్ మిల్లుల ప్రాంతాన్ని తిరిగి కొలవాలని ప్రస్తుత పన్ను స్లాబ్ రేట్ల ప్రకారం ఆస్తి పన్నును సవరించాలని ఆదేశించారు. ఈ డ్రైవ్‌లో అసిస్టెంట్ సంకేత్ కుమార్, (యు/టి) డిప్యూటీ కమిషనర్, జోనల్ ఆఫీసర్, నోడల్ ఆఫీసర్, రెవెన్యూ ఆఫీసర్, బిల్ కలెక్టర్, వార్డ్ ఆఫీసర్, పన్ను వసూలు బందం పాల్గొన్నారు.

వ్యవసాయంలో మహిళలే కీలకం

- ప్రముఖుల ప్రశంసలు పొందుతున్న అంకాపూర్ మహిళ రైతులు

నవతెలంగాణ-ఆర్మూర్



ఆకలిని అర్థం చేసుకొని వడ్డించేది అమ్మ. మానవాళికి అవసరమైన ఆహారం పండించేది రైతన్న . వ్యవసాయ జిల్లాగా పేరుపొందిన ఉమ్మడి జిల్లాల్లో ఆహారం వండి వడ్డించే తల్లులే అన్నదాతల పాత్ర పోషిస్తూ తమకు తామే సాటి అని నిరూపించుకుంటున్నారు. పట్టుదలతో వ్యవసాయం చేస్తున్నారు .ఎక్కువ ప్రయాసతో కూడుకున్న పసుపు పంట సాగులో మహిళలే కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే నిజామాబాద్‌కు వ్యవసాయ జిల్లాగా పేరు తీసుకురావడంలో సింహభాగం పాత్ర మహిళలదే అనడంలో ఎలాంటి సందేహం లేదు.. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా..

జిల్లాలోని ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామ మహిళ రైతులు చెమటోడ్చి ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యవసాయ పనులను బాధ్యతగా నిర్వహించడంలో మహిళ రైతులదే ప్రధాన పాత్రగా చెప్పవచ్చు. విత్తడం దగ్గర నుంచి కలుపు తీయడం, సాగునీరు అందించడం, ఎరువులు వేయడం, కోతలు, పండిన పంటను సంచుల్లో నింపడం వరకు అన్ని ప్రధానమైన పనులు మహిళ రైతులే చేసుకుంటారు. ఈ ప్రాంత మహిళా రైతులు తమ పిల్లలను చదివించడంలో కూడా ఆదర్శంగా నిలుస్తున్నారు. అంకాపూర్‌తో పాటు ఈ ప్రాంతంలోని వ్యవసాయదారిత కుటుంబాల పిల్లలు చాలామంది ఇంజనీరింగ్ పూర్తిచేసుకుని దేశ, విదేశాల్లో ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. వారి ఉన్నతి వెనక నిలిచింది మాత్రం ఈ మహిళ రైతులే కావడం విశేషం.

280 కుటుంబాలు సైతం..

దేశంలోనే ఆదర్శ గ్రామమైన అంకాపూర్ గ్రామ పురోభివృద్ధిలో కఠిన పరిస్థితుల్లోనూ నిబంధనతో సాగు చేస్తున్న నారీమణుల కుటుంబాలు 280 వరకు ఉన్నాయని గ్రామ మహిళా రైతు చిడ్డేటి ప్రమీల తెలిపారు. 30 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తూ, భర్త , కుటుంబ సభ్యుల సూచనల మేరకు ఇద్దరు కొడుకులను ఉన్నత చదువులు చదివించారు. ఒకరు అమెరికాలో ఉద్యోగంలో స్థిరపడగా మరొకరు కెనడాలో ఉన్నట్టు తెలిపారు. పసుపు పంట సాగులో నిర్విరామ కృషి చేస్తూ ఎకరానికి 9 నుండి 10 ట్రాక్టర్ల పసుపు తీస్తున్నట్టు, వీటితో పాటు మక్క, పల్లి, జొన్న పంటల సాగులో అన్ని తామై వ్యవహరిస్తున్నారు. పంట వేయాలన్న, కోయాలన్న మహిళ రైతులదే ప్రధాన పాత్ర.

భూమిని నమ్ముకున్నాం..

ప్రమీల-మహిళ రైతు, అంకాపూర్



భూమిని నమ్ముకుని వ్యవసాయం చేస్తున్నాం. మా పూర్తి సమయాన్ని వ్యవసాయానికే కేటాయిస్తూ వస్తున్నాం. పంట వేసినప్పటినుండి చేతికి వచ్చేవరకు నిత్యం శ్రమిస్తాం. పంట ఇంటికి చేరితే ఆనందంగా ఉంటుంది.

గల్ఫ్ బాధిత కుటుంబానికి రూ.5లక్షల ఆర్థికసాయం

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని బడా భీంగల్ గ్రామానికి చెందిన లొక్కిడి రాఘవేంద్ర ఇటీవల గల్ఫ్ బహరీన్ లో అనారోగ్యంతో మతి చెందారు.. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తల ద్వారా తెలుసుకున్న టీజీ ఎండీసీ చైర్మన్ అనిల్ ఈరవత్రి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్రప్రభుత్వం ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయించారు. బాధిత కుటుంబీకులు ఈరవత్రి అనిల్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సహాయం అందేలా కషి చేసిన మండల గ్రామ నాయకులకు, బడా భీంగల్ గ్రామ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ధన్యవాదాలు తెలుపుతున్న బాధిత కుటుంబీకులు

పోరాటాలతోనే మహిళల హక్కులు సాధిస్తాం

- మనువాదం, కార్పొరేట్ ఆర్థిక విధానాల లక్ష్యం శ్రమదోపిడియే
- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



మనువాదం కార్పొరేట్ ఆర్థిక విధానాల లక్ష్యం శ్రమదోపిడీని సాగించటమే. అటువంటి విధానాలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళలు. సంఘటితంగా పోరాటాలు చేయాలి. మనువాదసిద్ధాంతం మహిళలను మనుషులుగా కూడ గౌరవించే స్థితిలేదు. మహిళల స్వేచ్ఛ సమానత్వం, ఆర్థిక స్వావలంభనకు మనువాద సిద్ధాంతం వ్యతిరేకమైనది. పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలు సాగిస్తున్న శ్రమదోపిడిని సమర్థించటమే మనువాద సిద్ధాంతం కర్తవ్యంగా ఉంది. ఉత్పత్తి ప్రక్రియలో మహిళల శ్రమ కీలంగా ఉన్నప్పటికి అభివృద్ధిఫలాలు మాత్రం మహిళలలకు దక్కడం లేదన్నారు. ఆధునిక సమాజంలో సైతం మహిళలకు హక్కులు నిరాకరించబడుతున్నాయి. సమాజంలో అత్యంత ఎక్కువ దోపిడికి గురవుతున్నది మహిళలే. పనికేంద్రాల్లో భద్రత లేదు. చేస్తున్న పనికి భద్రతలేదు. మహిళ ప్రతిరోజు 5 గంటలశ్రమను కుటుంబ నిర్వహణ, పిల్లలు, కుటుంబసభ్యుల సంరక్షణకోసం చేస్తోంది. ఈ శ్రమ లెక్కలోకి రావటేదు. లక్షలకోట్ల రూపాయల విలువ గలిగిన మహిళల శ్రమకు గుర్తింపులేదు. అత్యంత తక్కువ వేతనాలతో కోట్లాదిమంది శ్రామిక మహిళలు పనిచేస్తున్నారు. వేతన భద్రత చట్టబద్ధమైన హక్కులు, కనీసవేతనం 26వేలు తదితర డిమాండ్ల కోసం పోరాటాలను ఉధృతం చేయాలి. పోరాటాలద్వారా సాధించుకున్న హక్కులను సైతం పాలక వర్గాలు హరిస్తున్నాయని అన్నారు. సమరశీల శ్రామిక మహిళల పోరాటానికి మార్చి-8 ప్రతీక అన్నారు.

ఎక్స్పోజర్ విజిట్‌లో గాంధారి ఉన్నత పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6, 7వ తరగతి విద్యార్థులు ఎక్స్పోజర్ విజిట్ 2 ఫేజ్‌లో భాగంగా డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, నర్సింగ్‌పల్లి, సారంగాపూర్, బాసర సరస్వతి ఆలయాలను సందర్శించారు. చారిత్రక కట్టడాలు, పురాతన ఆలయాలు సందర్శించడంతో నిర్మాణ శైలి, శిల్పుల నైపుణ్యత ఆనాటి చారిత్రక విషయాలు శిలాశాసనాల ద్వారా తెలుసుకోవచ్చని విజ్ఞానాన్ని పెంపొందించే ఈసందర్శన ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగా వెంకటేశ్వర్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీదేవి, శంకర్ గౌడ్, శరణ్య, సంగీత, నాగలక్ష్మి, సాయిలు, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ చేసిన సంస్థ కోరమండల్ కంపెనీ ప్రతినిధులు

నగరంలోని మారుతి నగర్‌లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో కోరమండల్ కంపెనీ లిమిటెడ్, ఇక్కా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులకు లక్ష రూపాయలు విలువ చేసే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళీకష్ణంరాజు జోనల్ హెడ్ హైదరాబాద్ మాట్లాడుతూ.. సంస్థ వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తూనే కార్పొరేట్ సోషల్ రెస్పాబిలిటీలో భాగంగా సమాజానికి, కమ్యూనిటీ అభివద్ధికి మేలు చేసే విద్య వైద్యం, పర్యావరణ, కన్స్ట్రక్షన్ రంగాల్లో సేవలు అందిస్తుందన్నారు. మహిళలు, యువత, పిల్లల అభివద్ధికి శిక్షణ, సహాయక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆయా కమ్యూనిటీలు అభివద్ధి పథంలో నడవడంలో ఎంతో కషి చేస్తుందన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ముఖ్యంగా ఆటిజం, లెర్నింగ్ డిజేబులిటీ సమస్యలతో బాధపడుతున్న వీళ్ళకి మంచి నాణ్యమైన విద్యను అందించే ఆలోచనలో భాగంగా వారికి ప్రత్యేకమైనటువంటి లెర్నింగ్ మెటీరియల్స్‌ను అందించాలని తెలిపారు. హైదరాబాద్ రిటైల్ జోన్ పరిధిలో 12 సెంటర్లకు ఈ లెర్నింగ్ మెటీరియల్ అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం అమలుకు హైదరాబాద్‌కు చెందిన ఇక్కా లెర్నింగ్ ఫౌండేషన్ సంస్థను ఏర్పాటుచేసుకున్నట్టు తెలిపారు. స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ సంస్థలో ఆటిజం, లెర్నింగ్ డిజేబులిటీ సమస్యలతో ఉన్న పిల్లలకు మంచి విద్యను ప్రోత్సహిస్తూ సుమారు 200 మంది చిన్నారులకు 151 రకాల టెర్నింగ్ మెటీరియల్స్ అందించామన్నారు. జరిగింది. ఈ కార్యక్రమానికి కోరమండల్ సంస్థ ప్రతినిధులైన వి. మురళీకష్ణం రాజు. హైదరాబాద్ జోనల్ హెడ్, మానస, జోనల్ హెచ్ ఆర్, మహేష్ జోనల్ ట్రైనర్, నిజామాబాద్ పరిధి ఏఎమ్ఆర్ఓ శేషన్న, ఇక్కా లెర్నింగ్ ఫౌండేషన్ డైరెక్టర్ కిషోర్ పాల్గొని స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్యకు అందజేశారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ పి.రాజేశ్వరి మానసిక వికలాంగ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశం

హాజరైన ఎంపీ ధర్మపురి అరవింద్



మాట్లాడుతున్న ఎంపీ అరవింద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జరిగిన టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో చైర్మన్ హోదాలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ శుక్రవారం పాల్గొన్నారు. తన తోపాటు టెలికాం అడ్వైసరీ కమిటీ సభ్యులు, జీఎం మెంబర్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు , డిప్యూటీ జనరల్ మేనేజర్ జగరాం, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలు, ప్రజలు ఎదుర్కొంటున్న నెట్ వర్క్ సమస్యలు తదితర అంశాలపై చర్చించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు

- మొదటి దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు
- డాక్టర్ సోమ శ్రీకాంత్ సర్జికల్ ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి కాదని దానిని మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని చివరి దశలో గనుక గుర్తించినట్లయితే సర్జరీల ద్వారా నయం చేయవచ్చని యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ ఆంకాలజిస్ట్ సర్జికల్ డాక్టర్ సోమ శ్రీకాంత్ అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని యశోద హాస్పిటల్స్ అనుబంధ సంస్థ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదాహరణగా జిల్లా కేంద్రానికి చెందిన 55 సంవత్సరాల ఒక వ్యక్తిని తాను హైదరాబాదులో మౌత్ క్యాన్సర్ తో బాధపడుతూ తన వద్దకు వచ్చారని ఆయన తంబాకు అధికంగా తినేవాడని దీనితో ఆయన నోటిలో పుల్లు ఏర్పడ్డాయని డాక్టర్ కు చూయించకుండా నిర్లక్ష్యం చేయడంతో క్యాన్సర్ కు దారితీసిందని చివరి దశలో తనను సంప్రదించినప్పుడు ఎడమవైపు దవడను పూర్తిగా తొలగించి ప్లాస్టిక్ సర్జరీ చేసి ఛాతి భాగం నుండి కండరాలను తొలగించి ముఖం పైన అతికించడంతో సంవత్సర కాలంగా చికిత్స పొందుతున్నాడని చివరి దశలో ఉండడం వలన అట్టి క్యాన్సర్ కణాలు పూర్తిగా చనిపోకపోవడంతో కీమోతెరపి చేయడం జరిగిందని సదరు రోగిని చూపించారు అనంతరం క్యాన్సర్ వ్యాధి బారిన పడ్డవారు భయపడవద్దని ప్రారంభ దశలోని డాక్టర్ను సంప్రదించినట్లయితే అధునాతన పరికరాలతో క్యాన్సర్ చికిత్సను నయం చేయవచ్చని తెలిపారు. రోగికి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా చికిత్స అందించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో యశోద ఆసుపత్రి అనుబంధ సంస్థ మేనేజరు నర్సింహా రెడ్డి, శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

ఏసీపీ శ్రీనివాస్

నవతెలంగాణ -రెంజల్

ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని బోధన్ ఏసిపి శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం మండలంలోని సాటాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు సంయమనం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెంజల్ ఎస్సై ఈ సాయన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాం కుట్టడానికి మహిళలు సిద్ధంగా ఉండాలి



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాబోయే విద్యా సంవత్సరానికి స్కూల్ యూనిఫాం కుట్టడానికి మహిళలు అందరూ సిద్ధంగా ఉండాలని, అందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని డిఆర్‌డిఓ సాయాగౌడ్ అన్నారు. రెండు రోజులుగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మహిళా టైలర్‌లకు మార్గనిర్దేశం చేశారు. పోయిన సంవత్సరం మహిళలు విజయవంతంగా యూనిఫాం కుట్టించి సకాలంలో స్కూల్ కు పంపిణీ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సంవత్సరం లో కూడా అన్ని స్కూళ్ల విద్యార్థులకు మహిళా సంఘాల సభ్యుల ద్వారానే కుట్టించడం జరుగుతుందని ,అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ డీపీఎం సాయిలు,సంధ్యారాణి, ఏపీఎం రాజేందర్ రిసోర్స్ పర్సన్ మాధవి,పద్మ సుజాత,మంజుల,మాధవి అన్ని మండలాల మహిళా టైలర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | మార్చి 08, 2025 | www.navatelangana.com

భారతీయ జనసంఘ్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-రామారెడ్డి

భారతీయ జన సంఘ్ 46వ ఆవిర్భావ దినోత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలోని మద్దికుంటలో గ్రామ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతులు సంఘటితం కావాలని.. సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు కొడగండ్ల రాజశేఖర్, ముత్యాల రాజు, చింత రాజురెడ్డి, ఓరగంటి లింబాద్రి, కుమ్మరి శ్రీనివాస్, ఓరుగంటి శివరాజు, చింత విట్టల్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



నవతెలంగాణ-నిజాంసాగర్

మహ్మద్‌నగర్ మండలంలోని నర్వ, గున్కుల్, తుంకిపల్లి, గాలిపూర్, తెల్గాపూర్ గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో మంజూరైన సి.సి రోడ్ల నిర్మాణాలకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఆకాష్, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ సిటీ: ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో...



కంఠేశ్వర్‌లో...



జక్రాన్‌పల్లిలో...

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

- డీఎంహెచ్‌ఓ రాజశ్రీ
- మహిళల పాత్ర లేనిదే మనుగడలేదు
- మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత
- ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టులకు సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, జర్నలిజంలో కూడా తమ వంతు పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారని జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారులు రాజశ్రీ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. సమాజంలో మహిళలు, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పని చేస్తూ దూసుకుపోతున్నారన్నారు. జర్నలిజంలో కూడా మహిళలు విశేషంగా రాణిస్తు ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధులుగా నవ సమాజ స్థాపనకు పాటుపడుతు న్నారన్నారు. వృత్తితో పాటు ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సక్రమంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత మాట్లాడుతూ, మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మహిళల పాత్ర లేనిదే సమాజ మనుగడ ముందుకు సాగదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైర శేఖర్, బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రిపోర్టర్లు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

కంఠేశ్వర్ : మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు రావాలని ప్రతిభను కనబరచాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా మహిళలు ఉన్నత చదువులు చదువుకొని శక్తివంతులై అన్ని రంగాల్లో ముందుకు రావాలని అన్నారు. మహిళల ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటి శిక్షణ తీసుకోవాలని అన్నారు. మహిళలపై దాడులు, అత్యాచారాలు నివారణకు చట్టాల మీద అవగాహన ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి కనకదుర్గ, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఆశా లత, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ పద్మావతి, న్యాయమూర్తులు కుష్బు ఉపాధ్యాయ, చైతన్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వసంతరావు, ట్రెజరర్ దీపక్, లైబ్రరీ సెక్రటరీ పిల్లి శ్రీకాంత్, మహిళా న్యాయవాదులు కవితా రెడ్డి, నీరజ, పరిపూర్ణా రెడ్డి, రజిత, మానస, అపూర్వ, రమ, కల్పన, స్నేహ, అంజలి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.


ఆర్మూర్: సన్మానించిన పలువురు

మహిళలపై జరుగుతున్న అణిచివేతను తిప్పి కొట్టాలి

జక్రాన్‌పల్లి : మహిళలపై జరుగుతున్న దాడులను అణిచివేతలను తిప్పి కొట్టాలని పగతిశీల మహిళా సంఘం నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భారతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా భారతి హాజరై మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలు మానభంగాలను తిప్పి కొట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. సమాజంలో మహిళల హక్కులను కాపాడాలని గ్రామ గ్రామాన మహిళా దినోత్సవాలను జయప్రదం చేయాలని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి మరియు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు మహిళలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి అమలుచేయలేదన్నారు. ప్రతి మహిళ చైతన్యమై అన్యాయాలపైన తిరుగుబాటు చేయాలని అప్పుడే మహిళ ఆత్మ గౌరవానికి విలువలు ఉంటాయని అన్నారు. మహిళలకు 2500, ఒంటరి మహిళలకు 2000 పింఛన్లకు 4000 ఇస్తామని ఇవ్వలేదని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నేడు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభకు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షురాలు ఇర్ల దివ్య, నాయకురాలు శ్యామల, బొంబాయి సప్న, కే సంగీత, పొన్నల శారద, లక్ష్మి, ఇఫ్టు నాయకులు బి.సూర్య శివాజీ, జేపీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు



నిజామాబాద్ సిటీ: ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించిన పలువురు

మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

- డాక్టర్ భాను



సైన్స్ ఫేయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మహిళలు అణిచివేతకు గురికాకుండా ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకురావాలని డాక్టర్ భాను అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకనంద హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం తోపాటు సైన్స్ ఫెయిర్‌ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రస్తుత సమాజంలో ఎటువంటి అనుచివేతకు గురికాకుండా, మహిళా శక్తివంతులుగా, స్వయం శక్తితో ఎదగడానికి ప్రభుత్వం కృషి చేయాలని, సంఘంలో ఎటువంటి అణచివేతకు గురికాకుండా ఉండేందుకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. అంతేకాకుండా సైన్స్ ఫెయిర్ తిలకించిన అనంతరం విద్యార్థుల్లో మంచి ప్రతిభ దాగి ఉందని, దానిని ఇటువంటి సందర్భాల్లో వెలికితీస్తేనే వారు ముందుకు సాగుతారని అన్నారు. పాఠ్యాంశాలపైన మరింత శ్రద్ధ పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ లతా నారా గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ జయశ్రీ, విద్యా సంస్థలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

(వేల్పూర్)ఆర్మూర్ : ఎస్టీటీ యూనియన్ వేల్పూర్ మండల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఆర్సి కార్యాలయం నందు మహిళా ఉపాధ్యాయులను మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నింటా తానై..

హక్కుల కోసం నిత్య పోరాటం

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్

ఇంటికి ఆమె మహారాణి ఇంట బయట అన్ని తానై ఆమె రాణిస్తుంది. అన్ని రంగాల్లో తనదైన ముద్ర వేసుకొని నేటి ఆధునిక కాలంలో మహిళ దృఢంగా నిలబడుతుంది. ఎలా అయినా... ఆమెనే ప్రత్యేకం అయితే గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం మొదలైన రంగాల్లో ప్రవేశించి మగవారికి ధీటుగా రాణిస్తున్నారు. అన్నింటా తానై అందరి మెప్పు పొందుతుంది.. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ కథనం..



మొట్టమొదటిసారిగా...

మొట్ట మొదటి సారిగా అమెరికాలో జాతీయ మహిళా దినోత్సవం 1909 ఫిబ్రవరి 28న జరుపుకున్నారు. ఆ తర్వాత ఏడాది కోపెన్‌హాగెన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమావేశంలో ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారు. 1913లో దీన్ని మార్చి 8వ తేదీకి మార్చారు. అప్పటినుంచి ఆ తేదీనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకుంటున్నారు. చైనా, ఉక్రెయిన్ వియత్నం లతో పాటు 15 దేశాలలో ఈ రోజున అధికారిక సెలవుదినంగా పాటిస్తున్నారు. తెలంగాణలో ప్రభుత్వం సైతం నేడు ప్రభుత్వ మహిళ ఉద్యోగినులకు సాధారణ సెలవు దినంగా ప్రకటించింది.

గర్భంలో ఉన్నప్పటి నుంచే వివక్ష...

లేచింది నిద్ర లేచింది మహిళా లోకం.. దద్దరిల్లింది పురుష ప్రపంచం అంటూ సినీ గేయ రచయిత నాలుగు దశాబ్దాల కిందే మహిళల చైతన్యం గురించి పాట రాశారు. గర్భంలో పడినప్పటి నుంచి వివక్షకు గురవుతూనే ఉంది. మహిళలను రక్షించుకునేందుకు చట్టాలున్న అమలులో మాత్రం చుట్టాలుగానే మారడంతో నేరాల సంఖ్య నానాటికి పెరుగుతుంది. వరకట్న నిరోధక చట్టం, గృహహింస చట్టం, లైంగిక వేధింపుల చట్టం ఇలా ఎన్ని చట్టాలున్న చట్టుబండలే... మహిళ ప్రజా ప్రతినిధులు పదవికి పరిమితం అవుతున్నారు. కుటుంబ సభ్యుల జోక్యం తగ్గడం లేదు.. మహిళ దినోత్సవం సమయంలోనైనా కాకుండా మిగతా సమయాల్లోనూ మహిళలకు గుర్తింపును ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగాలలోను తగిన రిజర్వేషన్లు కల్పించాలని మహిళలు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లాల నుండి రాణించిన, రాణిస్తున్న మహిళలు...

ఉమ్మడి జిల్లాల నుంచి శ్రమశక్తి నుంచి పరిశ్రమల వరకు మహిళల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉంది. స్థానిక సంస్థల నుంచి సర్పంచ్.. మున్సిపల్ స్థాయి వరకు జడ్పిటిసిలు.. ఎంపీపీలు మున్సిపల్ చైర్ పర్సన్లు.. మేయర్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లాస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు వారు తమ ప్రతిభను కనపరుస్తున్నారు. విద్య, వైద్యం, రాజకీయం, ఉద్యోగం, వ్యవసాయం, పరిశ్రమలు, సినిమా, జర్నలిజం రంగాల్లో ప్రతిభ కనపరుస్తూ మగవారికి దీటుగా సేవలు అందిస్తున్నారు. జిల్లా జనాభాలో మహిళల శాతమే ఎక్కువగా ఉంది. మొత్తం జనాభాలో 50శాతం మహిళలు ఉండగా 49శాతం పురుషులు ఉన్నారు. జిల్లాలోని బోధన్ మండలంలోని అందాపూర్ గ్రామానికి చెందిన చిందుల ఎల్లమ్మ ఇందూరు ఖ్యాతిని ఖండాంతరాల్లో నిలిపారు. చిందు కళాకారునిగా హంస పురస్కారాన్ని అందుకున్నారు. ఇందూరు ఝాన్సీ లక్ష్మీబాయిగా పేరుపొందిన సిర్నాపల్లి సంసానాదీశరాలు శీలం జానకి బాయ్ 1875 నుంచి 1921 వరకు పరిపాలించారు. ఈ సమయంలో నిజాంను మెప్పించి రైలు మార్గాన్ని ఏర్పాటు చేయించారు. జిల్లా అభివృద్ధికి పాటుపడ్డారు. క్రీడల్లో యెండల సౌందర్య, నిఖిత్ జరీన, హిమాలయ పర్వతం అధిరోహించిన మలావత్ పూర్ణ, గతంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్గా పనిచేసిన ఐఏఎస్ అరుణ బాల్కొండ నియోజకవర్గం లోని కమ్మర్పల్లి మండలంలోని చౌటుపల్లి గ్రామానికి చెందిన భోగ విశ్వశ్రీ, క్రీర్తి శేషులు మాజీ ఎంపీ కేష్‌పల్లి గంగారెడ్డి మనమరాలు కీర్తి రెడ్డి సినిమా రంగంలో రాణించగా, గీతా సింగ్ టీవీ రంగంలో తన ప్రతిభను కనపరుస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు జిల్లా కోడలు కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ పార్లమెంటుకు పద్యం వహించి తన గొంతును వినిపించారు.

వ్యవసాయంలో... బీడీ పరిశ్రమలో...

లక్షలాది కుటుంబాలను పోషిస్తున్న బీడీ పరిశ్రమ మహిళలపై ఆధారపడి కొనసాగుతుంది వారు నిత్యం బీడీలు చుడితే తప్ప కుటుంబాలు నడవని పరిస్థితి ఉమ్మడి జిల్లాల్లో ఉంది. ఎంతోమంది గల్ఫ్ కు వలస వెళ్లితే మహిళలు అంతా తామై నడిపిస్తున్నారు. జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ డివిజన్ వ్యవసాయంలో పేరుగాంచడం వెనక మహిళల పాత్ర ఎక్కువగా ఉంది. మండలంలోని అంకాపూర్ సీడ్ విలేజ్‌గా పేరు తెచ్చిన అక్కడ 20శాతం వ్యవసాయం మహిళలదే.

మహిళలే ... గెలుపు నిర్ణేతలు...

జిల్లాలోని ఏ ఎన్నికలు జరిగిన మహిళలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుకు వస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు పురుషుల కంటే అధిక సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే స్ఫూర్తితో గత అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలే ముందు వరుసలో ఉన్నారు. గ్రామపంచాయతీ మండల పరిషత్ పార్లమెంట్ ఎన్నికల్లోను మహిళలు గణనీయంగా ఓటు వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి జిల్లా పరిధిలోని 9 నియోజకవర్గాల్లో నమోదైన పోలింగ్ వివరాలలో పురుషుల కంటే మహిళలే అధిక సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అభ్యర్థుల గెలుపోటములను మహిళలే నిర్ణయించారు.

ప్రతి ఆడపిల్ల వాళ్ల కాళ్లపై నిలబడాలి



ప్రతి ఆడపల్లి వాళ్లకాళ్లపై వారు నిలడాలి. మహిళలు స్వయంగా తామే నిర్ణయాలు తీసుకొని స్వతంత్రంగా వ్యవహరించగల గాలి. ఆర్థికంగాను స్వతంత్రం గాను ఎదిగేలా చిన్ననాటి నుంచి తల్లిదండ్రులు ప్రోత్సహించాలి.

డాక్టర్ బాశెట్టి మృణాళిని, నటరాజ నృత్యానికేతన్ నాట్య గురువు, ఆర్మూర్

చిన్ననాటి నుంచే సమానంగా చూడాలి



బాలికలు బాలురు అనే తేడా లేకుండా చిన్నప్పటినుంచే సమానంగా చూడాలి. చిన్ననాటి నుండి సమానత్వం అలవాటు చేయాలి. మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించగలగాలి.

శ్రీదేవి, ఫారెస్ట్ అధికారి, ఆర్మూర్

పాలేపు రవికిరణ్‌కు పరామర్శ



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పాలేపు రవి కిరణ్ ను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ శుక్రవారం పరామర్శించారు.ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో కాలుకు గాయమై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను నాగపూర్ గ్రామంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాగొంతుకగా నిరంతరం ఉద్యమించే నాయకుడికి ఇలా జరగడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని, తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వేములవాడ బ్రహ్మం, జగిత్యాల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, కమ్మర్ పల్లి సింగిల్ విండో డైరెక్టర్ రెని విజయ్, నడుకుడ శేఖర్, తదితరులు ఉన్నారు.